## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:95 | శనివారం, నవంబర్ 01, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# చరిత్ర సృష్టిద్దాం రండి

**•పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు • జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ**

చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది.

ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.







## చాక్లెట్ ఆశ చూపి చిన్నారిపై అఘాయిత్యం

చౌటుప్పల్ గ్రామీణం: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. నాలుగేళ్ల చిన్నారిపై మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి అఘాయిత్యానికి పాల్పడ్డారు. చిన్నారి కేకలు వేయడంతో తలుపులు పగలగొట్టి స్థానికులు చిన్నారిని కాపాడారు. బాలికను ఆస్పత్రికి తరలించి, నిందితులను పోలీసులకు అప్పగించారు. చిన్నారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిందితులు మద్యం లేదా గంజాయి సేవించి ఉండొచ్చని, ఆ మత్తులోనే చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం. -పేజి 2లో ▶

# ఉక్కు సంకల్పం, అచంచల నాయకత్వం పటేల్ సొంతం

### దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన వ్యక్తి సర్దార్ పటేల్

**పటేల్ స్ఫూర్తికి నివాళులు: ఏకత, పౌర బాధ్యత బోధించిన దార్శనికుడు**

**సుస్థిర జాతి శిల్పి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన మహనీయుడు**



అమరావతి: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. ఈ మేరకు సీఎం 'ఎక్స్'లో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు, వాటిని కాపాడే బాధ్యత కూడా ప్రతి పౌరుడిదని బోధించిన దార్శనికుడు ఆయనని కొనియాడారు. ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి అని అన్నారు.దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన ఆ మహనీయుని ఆత్మస్ఫూర్తికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. -పేజి 2లో ▶





# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు

తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది.

-పేజి 2లో ▶



## మొంథా తుపాను..

**నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి: పవన్**

- నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.
- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

2 లో

## ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్దరణ

# తక్షణం 250 కోట్లు విడుదలకు అంగీకారం



**మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం**

ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీకారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. -పేజి 2లో ▶



## ఇది కారు, బుల్డోజర్ మధ్య జరిగే ఎన్నిక: కేటీఆర్

- కాంగ్రెస్ మోసం: అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.
- ఎంఐఎం నేతల చేరిక: తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పలువురు ఎంఐఎం నేతలు బీఆర్ఎస్‌లో చేరారు.

2 లో

## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

- ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు
- కేబినేట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు



2 లో

## కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం

### ఆదుకోవాలంటున్న రైతాంగం

-పేజి 2లో ▶

# విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.31)జనసముద్రం న్యూస్ భువనగిరి:-**





కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభమైన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా భువనగిరిలోని భాగయత్ పాఠశాలలో విజిలెన్స్ అండ్ షేర్డ్ రెస్పాన్స్బిలిటీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సి జి ఎస్ టి అసిస్టెంట్ కమిషనర్ కోసంగి శ్రీనివాస్ ఐ ఆర్ ఎస్ ముఖ్యఅతిధిగా హాజరై,పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి సి జి ఎస్ టి రేంజ్ అధికారి జయప్రకాశ్,ఉప్పల్ డివిజన్ సూపరింటెండెంట్లు తాతికొండ శ్రీనివాస్ రావు,కె. శ్రీధర్,భువనగిరి సి జి ఎస్ టి ఇన్స్పెక్టర్ భినయ్,టిటిపిఏ మాజి సంయుక్త కార్యదర్శి, స్థానిక ఆడిటర్ గార్లపాటి నాగరాజు,భాగయత్ స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అరిగోస పడుతున్న రైతన్న.

## అధికారుల ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 అక్టోబర్**





గత మూడు రోజులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల జమ్మికుంట,ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దేశానికి అన్నం పెట్టే రైతన్న రోదనలు ఆకాశాన్ని మిన్నంటాయి.చేతికందే పంటలు అకాల వర్షంతో కాలువలలో, చెరువులలో నిండాయి. పంటలు కొట్టుకొని పోయి చేతికి అందకపోవడంతో రైతులు విలవిల్లాడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం రైతుల గోస ఆలకించి పంట నష్టం వాటిల్లిన రైతులను ఆదుకోవాలని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్లను వేడుకుంటున్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో క్షేత్రస్థాయిలో పంట నష్టం పై పూర్తిస్థాయి సర్వే జరిపి తగిన విధంగా నష్టపరిహారం అందించాలని రైతులు తమ తమ ఆవేదనలు వెల్లబోసుకుంటున్నారు.మండల స్థాయిలోని అధికారులు (తహాసిల్దార్, ఎంపీడీవో) అందించే ఆపన్నహస్తం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం ఏ మేరకు స్పందిస్తుందోనని ఆశలు పెట్టుకుంటూ రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# వోపా - హుజురాబాద్ నియోజకవర్గ కమిటి ఎన్నికలకు హాజరు కాగలరు.

## వోపా నూతన కార్యవర్గం కు సమాయత్తం.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 అక్టోబర్**



హుజురాబాద్ విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ యొక్క నూతన కమిటీని 2026 - 2028 సంవత్సరమునకు తేదీ: 03 - 11 - 2025 రోజున ఉదయం 11-00 గంటలకు చాణక్య డిగ్రీ %ఽ% పిజి కళాశాల జమ్మికుంట లో ఎన్నుకొనుటకు నిర్ణయించనైనది.ఇట్టి ఎన్నికలలో వోపా - హుజురాబాద్ కమిటీ సభ్యులు మరియు శాశ్వత సభ్యులు తప్పకుండా హాజరై నూతన కమిటీని ఎన్నుకోగలరు. ఇందులో జిల్లా వోపా బాధ్యులు ఎన్నికల అధికారులుగా వచ్చి నూతన కమిటీని ఎన్నిక చేయుదురు అని ప్రధానకార్యదర్శి బ్రహ్మశ్రీ మామిడోజు సదానంద చారి గారు తెలియజేసినారు. ఈ సమావేశంలో శ్రీ కట్ట నాగభూషణాచారి మరియు తాటికొండ భద్రాచారి గారు పాల్గొన్నారు.

ప్రధానకార్యదర్శి
మామిడోజు సదానంద చారి
వోపా - హుజురాబాద్
బ్రహ్మశ్రీ మామిడోజు సదానంద చారి.
ప్రధాన కార్యదర్శి.

# ఘనంగా ఉపాధ్యాయురాలి పదవీ విరమణ వీడ్కోలు సమావేశం.

## సమాజానికి ఉపాధ్యాయులే దిశా, నిర్దేశకులు.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్))న్యూస్ ప్రతినిధి: 31 అక్టోబర్**



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు రేఖా మేడం పదవవీ విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా ముగిసింది.ఎంతో వృత్తి నిబద్ధతతో ఉపాధ్యాయ వృత్తిలో పిల్లలతో మమేకమై బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం ఆనందదాయకమని ఉపాధ్యాయురాలు రేఖా మేడం ఈ సందర్భంగా తెలిపారు.

ఈ పదవీ విరమణ దినోత్సవ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత మేడం హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి హేమలత మేడం మాట్లాడుతూ గురువు శిక్షణతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, గురువు చూపే మార్గంలోనే శిష్యులు నడవాలని సూచన చేశారు.తరగతి గదిలో నేర్పిన పాఠాలు సభ్య సమాజానికి ఉపయోగపడే విధంగా క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలని విద్యార్థులను కోరారు.తదనంతరం ఉపాధ్యాయురాలిని శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తిరుపతి, అంజన్ బాబు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉక్కు సంకల్పం, అచంచల నాయకత్వం పటేల్ సొంతం

మొదటి పేజీ తరువాయి

**దృఢమైన సంకల్పం పటేల్ సొంతం: లోకేశ్**

సర్దార్ వల్లభ్భాయ్ పటేల్కు ఏపీ మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. దేశ ఐక్యతకు కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ అని కొనియాడారు. దేశ తొలి హోంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారన్నారు. దృఢమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతమని చెప్పారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశానికి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

# మొంథా తుపాను..

## నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి: పవన్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ద్వారా సమీక్షించారు. తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించడంతో పాటు పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలన్నారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపైనా ఆరా తీశారు. ఏలేరు కాలువ గట్టు పటిష్ఠతకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలన్న పవన్.. తుపాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్వో, ఆర్డీవోలు, పడా ప్రాజెక్టు డైరెక్టర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇది కారు, బుల్డోజర్ మధ్య జరిగే ఎన్నిక: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్లో పలువురు ఎంఐఎం నేతలు కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని కాంగ్రెస్ను అడగాలన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచేది మాగంటి సునీతనే అని తెలిపారు. ఇది కారు, బుల్డోజర్ మధ్య జరిగే ఎన్నిక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రౌడీయిజం పెరిగిపోయిందని విమర్శించారు. ఈ సర్కారు ఎవరినీ వ్యాపారాలు చేసుకోనివ్వడం లేదని దుయ్యబట్టారు.

# ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి

నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది.అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున:ప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది.నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

# భద్రాచలంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**






పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని, రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేవు. పోలీసుల సేవలను స్మరించుకుంటూ రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అలాగే సిఆర్పిఎఫ్ బెటాలియన్ జవాన్లు, పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు, వికలాంగులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ, సిఐ నాగరాజు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు సతీష్, శ్యామ్ ప్రసాద్, ట్రాఫిక్ SI తిరుపతి, స్థానిక యువత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం



మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా అజారుద్దీన్ను నియమించారు.

# సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్సాగర్ రావులు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం

మొదటి పేజీ తరువాయి

సైదాపూర్ లో కురిసిన భారీ వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు వడ్లు పోశారు. అయితే బుధవారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వెంకేపల్లి తుమ్మల చెరువు మత్తడి ఎక్కువ కావడంతో కట్టు కాలువలో ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి కట్టు కాలువ రెండు చోట్ల తెగిపోయింది. ఒక్కసారిగా వరద నీరు రావడంతో సైదాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద పోసిన సుమారు 200 ట్రిప్పుల వడ్లు నీట మునిగాయి. ప్రవాహం ఎక్కువ కావడంతో పెద్ద మొత్తంలో వడ్లు కొట్టుకు పోయాయి. పలువురు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి ఏడు కొనుగోలు కేంద్రం వద్దనే వడ్లు పోస్తామని, ఈసారి కట్టు కాలువ తెగడంతో మా కష్టం అంత నీటి పలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కట్టు కాలువ తెగడంతో వెంకేపల్లి, సైదాపూర్, జాగిరిపల్లి గ్రామాలలో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. కట్టు కాలువ మమ్ముల్ని నట్టేట ముంచిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పట్టణంలో 202 మిల్లి మీటర్ల వర్షం నమోదుకావడంతో కల్వర్టుల వద్ద వరద నీటికి సైదాపూర్-హుజురాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# చాక్లెట్ ఆశ చూపి చిన్నారిపై అఘాయిత్యం

మొదటి పేజీ తరువాయి

అత్యాచారానికి గురైన బాలికను సీడబ్ల్యూసీ బృందం చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రిలో పరామర్శించింది. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుంది. అనంతరం మెరుగైన వైద్యం కోసం చిన్నారిని హైదరాబాద్లోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు.



# అకాల వర్షంతో రైతులు నష్టపోయారు- వెంటనే ఆర్థిక సాయం ప్రకటించాలి

**ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

జనసముద్రం న్యూస్ 31 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం





ఎల్కతుర్తి మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా రైతాంగం తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటోందని పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం ప్రకటించాలని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు

నష్టపోయిన రైతులను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు పంటను కోయడానికి సిద్ధం అయ్యాడు.కానీ ప్రభుత్వం మాత్రం కళ్లెదురుగా రైతు బాధ మిగిలేలా చేసింది ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా తెరవడం మిల్లర్లను అలర్ట్ చేయకపోవడం వల్ల పంట నీటిలో పాడైంది వర్షం పడకముందే రైతుల కన్నీళ్లు పడుతున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులను రుణమాఫీ పేరుతో మోసగించారని ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపోవడం రైతులకు మరింత నష్టమైందని మండిపడ్డారు బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి రైతులను అప్పుల భారం వైపు నెట్టేస్తున్న ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం గురించి ఒక్క క్షణం ఆలోచించలేదన్నారు"రైతే రాజు అన్న మాట ఇప్పుడు కేవలం సభల స్టేజ్‌లపై వినిపించే నినాదంగా మారిపోయింది రైతు పంట మునుగుతుందో లేదో పట్టించుకునే ప్రభుత్వ ఆఫీసర్ కూడా లేదు గొలుసు కట్టు కాలువలు ఉంటే ఇవాళ ఇంత నష్టం జరగకపోయేదాని ఇదేనా రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం?" అని ప్రశ్నించారు మండలంలో ఐకేపీ సెంటర్ల కోసం స్థలాలు ఇప్పటికీ కేటాయించకపోవడం.

నష్టపరిహార సర్వేలు కూడా ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోందని అన్నారు.

పంటలు మునిగాయి రైతు కష్టం మట్టిలో కలిసింది కానీ అధికారంలో ఉన్నవారి హృదయాలు మాత్రం రాతిలా గట్టిపడ్డాయి జాతీయ విపత్తు అంటూ బాధ్యత కేంద్రం మీద నెట్టే నైపుణ్యం ఈప్రభుత్వానికి ఉంది కానీ బాధలతో ఉన్న రైతు ఇంట పంటాపొలాలకు వెళ్లే ధైర్యం లేదు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రైతు కోసం రాజకీయాలు పక్కన పెట్టే సమయం వచ్చిందని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే రైతు పంట నష్టాన్ని అంచనా వేసి నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య,జనాగనికిష్టయ్య,మూష్క వెంకటేష్,

ఆడపు శ్రీ వర్ధన్,పెరుగు మధు,చిదురల వెంకటేష్,పుట్ట కనకయ్య,సాంబశివరెడ్డి శ్యాంసింగ్,చదిరం రాకేష్, కోడం రమేష్,రమణ చారి, ఉడుత సూర్యనారాయణ,విద్యాసాగర్,పోగుల కార్తీక్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (యస్.టి.యు.టి.యస్)

**జమ్మికుంట మండల నూతన కార్యవర్గం ఎన్నిక.**
**అధ్యక్షులుగా మేడుదుల నాగరాజు.**
**ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ రజాక్ పాషా.**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 31 అక్టోబర్

జమ్మికుంట మండల యస్.టి.యు.టి.యస్. సంఘం యొక్క నూతన కార్యవర్గం శుక్రవారం రోజున ఏర్పాటు కావడం జరిగింది. యం.పి.యు.పి.ఎస్.ధర్మారం పాఠశాల ఆవరణలో మండల కౌన్సిల్ సమావేశం అనంతరం ఎన్నికల అధికారి రవీంద్ర నాయక్ మరియు సీనియర్ నాయకులు జి. భాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండల నూతన శాఖ ఎన్నిక పూర్తయింది.

జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులుగా మేడుదుల నాగరాజు ప్రధాన కార్యదర్శిగా యం.డి. రజాక్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అసోసియేట్ ప్రెసిడెంట్ గా లోకిని తిరుపతి, ఫైనాన్స్ సెక్రటరీగా కుర్ర సమ్మయ్య , ఉపాధ్యక్షులుగా విమ్ శ్రీనివాస్, పి.ప్రవీణ, కె. మహేందర్, కె. అంజనీ ప్రసాద్, బందెల్లి రాజు,



యం.డి. రజాక్ పాషా

జె.తేజస్విని నాయక్, ఫైనాన్స్ కమిటీ మెంబర్లుగా డింగరి రవి కిరణ్ , రాచపల్లి స్వామి, కె.అశోక్ కుమార్, బి.స్వప్న, కె.లహరి కార్యదర్శులు గా వంశీకృష్ణ , కుర్ర శ్రీనివాస, బి. రాహుల్, ఎ.తిరుపతి, సంధ్యారాణి ,సుమేర, యం.శిరీష, రజిత ,అనూష ,యల్.శిరీష గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా కౌన్సిలర్లుగా పి. పురుషోత్తమ మూర్తి ,



యం. నాగరాజు

కె.రాజిరెడ్డి , డి.రఘు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన మేడుదుల నాగరాజు, రజాక్ పాషా మాట్లాడుతూ జమ్మికుంట మండలంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని నూతన కార్యవర్గం తరపున హామీ ఇవ్వడం జరిగింది. సహకరించిన ప్రతి ఒక్కరికి కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు

**పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

జగిత్యాల అక్టోబర్ 31 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.

ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి పనిచేసిన పాఠశాలకు దూరం కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుంది అందుకే జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ సేవలను కొనియాడారు.అనంతరం ప్రభాకర్ ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ కిషన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు,తిరుపతి, ఉపాధ్యాయులు శోభన్,అనిత,వేణు గోపాల్,మహేందర్,రమేష్,ఆలీం, వాసు,తిరుపతి,అక్బర్,దివ్య తదితరులు

# జూబ్లీహిల్స్ లో ముమ్మర ప్రచారం.

**ప్రచార జోరు పెంచిన స్వతంత్ర అభ్యర్థి సపవట్ సుమన్ నాయక్**

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గెలవాలని అజారుద్దీన్ మంత్రివర్గంలో తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో అబద్ధపు మాటలు చెప్పి మళ్లీ గెలవాలని ప్రయత్నం చేస్తుదని, ముస్లిమ్స్ ఓట్లు ఎక్కువ ఉన్నా జూబ్లీహిల్స్ లో అజారుద్దీన్ మంత్రి పదవి ఇచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ 40 లక్షలు గల లంబాడాలకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు.. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడిస్తానని హెచ్చరించారు. లంబాడలకు మంత్రి పదవి ఇవ్వకుండా ఉత్తంకుమార్ రెడ్డి జానారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పొందుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి తన కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు....

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ 31 అక్టోబర్ బిజినపల్లి మండలం



బిజినపల్లి మండల కెద్రంలో మొదటి ఉప ప్రధానమంత్రి, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని బిజినాపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

భారత దేశ సమగ్రత కోసం ఎంతగానో కృషి చేసిన దేశభక్తుడు, ఉక్కుమనిషి పటేల్ అలాగే వారి జయంతి ని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకొంటున్నాము.ఆధునిక అఖిల భారత సేవల వ్యవస్థను స్థాపించినందుకు ఆయనను "భారత పౌర సేవకుల పోషకుడు" అని కూడా ప్రేమగా గుర్తుంచుకుంటం. పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత పటేల్ కే దక్కుతుంది.ఈ కార్యక్రమం లో గంగనమోని శివ జాజల అంజి బెక్కరి శివుడు గడ్డమీద మహేష్ బొల్లు రాజు పరమేష్ హరీష్ అరవింద్ కేశవులు నరసింహ్మ వీరస్వామి శ్రీను సాంబ తదితరులు పాల్గొనారు

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

జన సముద్రం న్యూస్ 31 అక్టోబర్ బిజినపల్లి మండలం



బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం లో దశమి శుక్రవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణఉత్సవం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవంలో వివిధ కైంకర్యాలు బ్రాహ్మణులచే నిర్వహించారు.అనంతరం పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనం, స్వామివారి తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ దేవాలయంలో ప్రతిరోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కోరిన భక్తులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పూజా సామాగ్రిని తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.వివరాలకు ఆలయ సిబ్బంది సెల్ నెంబర్ 7981707326 లో సంప్రదించాలని ఆలయ చైర్మన్ విష్ణుమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మనూసాని విష్ణుమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు, అర్చకులు జయంత్, దేవాలయ సిబ్బంది ఆర్.శివకుమార్ బాబయ్య, స్వామివారి సేవకులు పాలెం జగదీష్, భక్తులు ,మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి.

జన సముద్రం న్యూస్ 31 అక్టోబర్ బిజినపల్లి మండలం



బిజినపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ పుట్టినరోజును జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు భారత దేశ ప్రజలందరూ సమైక్యంగా ఉన్న రోజున దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని వల్లభాయ్ పటేల్ తెలియజేశారని ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ శ్రీకాంత్ భాగ్యలక్ష్మి లావణ్య చెన్నమ్మ ఇంద్రాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తొందరగా రైతుల వద్ద ఉన్న ధాన్యన్నీ కొనుగోలు చేయాలి.

**ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ డిమాండ్.**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31



జన్నారం మండలం తో పాటు ఖానాపూర్ నియోజకవర్గం లో అనేక మండలాలు తుఫాన్ ప్రభావంతో చేతికి అంది వచ్చిన పత్తి, వడ్లు, సోయా, మొక్కజొన్న, తదితర పంటలతో పాటు కూరగాయల పంటలు భారీగా దెబ్బతిన్నాయి. రైతులు గత కొన్ని రోజులుగా యూరియా కొరతతో ఇబ్బందులు పడిన రైతులకు వెనువెంటనే నెలరోజుల వ్యవధిలో అకాల వర్షాల ద్వారా ప్రభుత్వం ముందు చూపు లేకుండా గిడ్డంగులలో ఏర్పాట్లు చేయకపోవడం టార్పైన్ కవర్స్ అందుబాటులో ఉంచకపోవడం వడ్లు కొనుగోలు చేయడంలో జాప్యం వహించడం ముందస్తుగా రైతులకు పండిన పంటలు తడవడంతో తడిసిన పంటను వెంటనే ప్రభుత్వం మద్దతు ధరతో కొనాల్సిన పరిస్థితి ఉందని భుఖ్య జాన్సన్ నాయక్. ఖానాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ ప్రభుత్వానికి మనవి చేశారు. గత పది సంవత్సరాలలో .కెసిఆర్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని వరి కల్లాలను పొలం వద్దనే నిర్మించి బస్సుల ద్వారా ప్రత్యేకంగా రైతుకు వడ్ల బస్తాలను తీసుకుపోయే విధంగా సౌకర్యాలను ఏర్పరిచింది అన్నారు.

ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం రైతుల వద్ద ఉన్న పంటను తక్షణమే కొనుగోలు చేసి రైతులకు కొంత ఉపసంహరణ చేకూర్చేలా చూడాలని ఖానాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు

# మండల స్థాయి క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ కీ ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు..

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచారు. క్రీడా విభాగాల్లో చక్కని ప్రదర్శన కనబరచి పాఠశాలకి గౌరవాన్ని తీసుకొచ్చారు. ముఖ్యంగా అండర్ 17 కబడ్డీ విభాగంలో మొత్తం ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.

ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు గారు, డైరెక్టర్ చందు గారు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎంపికైన విద్యార్థులు:**



అండర్ 17 కబడ్డీ బాలికల విభాగం
1. బి. ఉదయశ్రీ (తండ్రి పేరు: హనుమంతరావు)
2. ఎస్. బాలపోర్ణిక (తండ్రి పేరు: రాంబాబు)
3. ఎం. మౌనిక (తండ్రి పేరు: రామకృష్ణ)
4. వై. నవ్య రెడ్డి (తండ్రి పేరు: ఆదిరెడ్డి)

అండర్ 17 కబడ్డీ బాలుర విభాగం
1. డి. నాగ అఖిల్ (తండ్రి పేరు: హనుమంతరావు)
2. ఎస్.డి. అహ్మద్ (తండ్రి పేరు: ఇక్బాల్)

ఎంపికైన విద్యార్థులు ప్రస్తుతం జిల్లా స్థాయి క్రీడలకు శిక్షణ పొందుతూ సన్నద్ధమవుతున్నారు. 2 వ తారీకు సర్దార్ పటేల్ స్టేడియం జరుగు అండర్ 17 విభాగంలో పాల్గొంటారు. అలాగే గర్ల్స్ 3వ తారీకు తనికెళ్ల జరుగు అండర్ 17 గర్ల్స్ విభాగంలో పాల్గొంటారు.

ఈ కార్యక్రమంలో లివైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు గారు, పి.డి. మరియు పి.ఇ.టీ.లు ప్రవీణ్ కుమార్, శివ, కరిష్మ అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల సమాజం మొత్తం వారికి భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఉక్కుమనిషి భారతరత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి.. చిత్రపటానికి ఘనంగా నివాళులు....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బంధారపు లింగస్వామి గారి అధ్యక్షతన మన ఉక్కుమనిషి భారతరత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బూర నర్సయ్య గౌడ్ గారు మరియు భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ గారు పాల్గొని భువనగిరి పట్టణంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి తదనంతరం భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గారి ఆధ్వర్యంలో ఐక్యత మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బూర నర్సయ్య గౌడ్ గారు మాట్లాడుతూ పటేల్ గారు సుస్థిర జాతి నిర్మాణానికి బాటలు వేసిన ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవం గా దేశం మొత్తం జరుపుకుంటుందని ఆపరేషన్ పోలో తో తెలంగాణ నిజాం రాజు మెడలు వంచి తెలంగాణ రాష్ట్రానికి స్వేచ్ఛ వాయులు అందించినటువంటి తొలి జాతీయ హోం శాఖ మంత్రివర్యులు పటేల్ గారు అని కొనియాడారు



అదే విధంగా 562 స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ తో లో కలిపిన గొప్ప నాయకుడు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ గారు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ నాయకుడు. ఆయన ఒక భారతీయ న్యాయవాది అని వందలాది సంస్థానాలను రక్తపాతం లేకుండా ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడంలో ఆయన చేసిన కృషికి గాను ఆయనను దేశ ప్రజలు ఉక్కుమనిషిగా కీర్తిస్తున్నారు వల్లభాయ్ పటేల్ గారు భారతదేశపు మొదటి ఉప ప్రధానమంత్రిగా మొదటి హోం మంత్రిగా సేవలు అందించారు. ఆయన భారత గణతంత్ర స్థాపక సభ్యుడుగా కూడా సేవలు అందించారు నేటి యువతరానికి పటేల్ గారి ఆలోచనలను పరిచయం చేయాలని ఆయన దేశభక్తి మరియు క్రమశిక్షణ సేవాభావం మనందరిలో పెంపొందించుకోవాలని దేశం పట్ల గౌరవాన్ని మరియు పటేల్ గారి స్ఫూర్తితో దేశ నిర్మాణంలో భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్ గారు దాసరి మల్లేశం గారు కాదూరా అచ్చయ్య మాయ దశరథ, గూడూరునరోత్తం రెడ్డి, పాదరాజు ఉమా శంకరరావు, పట్నం శ్రీనివాస్ వేముల నరేష్, మంగ నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, లక్ష్మీనారాయణ, కోటేష్, మహమ్మద్, సదానందం గౌడ్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, వినోద్ జాదవ్, లక్ష్మీనారాయణ సత్యనారాయణ, గంగేష్, కుమారస్వామి, సతీష్, శేఖర్ రెడ్డి, శ్రీను, పాండు, క్రాంతి, రమేష్, సిద్ధులు, శేఖర్, మల్లికార్జున్, బాల శంకర్, రాజు, ప్రవీణ్, వంశీ, ఉషా కిరణ్ మరియు కార్యక్రమం కో కన్వీనర్లు బురుగు శేఖర్ రెడ్డి మరియు పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టాన్ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం

జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 31:( కోహెడ ప్రసాదరావు)

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల ప్రాంతంలో హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ఆకాశంలో చక్కెరులు కొట్టింది. మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకొని వీక్షించారు. నీటమునిగిన పంటలు , దెబ్బతిన్న రోడ్లు ,కూలిన కల్వర్టులు , నియోజకవర్గంలో భారీ వరదకు వ్యక్తులు గల్లంతు ప్రదేశాలను వారు పరిశీలించారు.

హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకెళ్లడంతో నియోజకవర్గంలో జరిగిన మొత్తం నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి, మధ్యాహ్నం మొంథా తుఫాన్ కు దెబ్బతిన్న వరద ప్రభావిత



ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో భీమదేవరపల్లి మండలంలో 42 సెంటీమీటర్ల వర్షపాతం, హుస్నాబాద్ మండలంలో 35 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది.భారీ వరద తో మార్కెట్ యార్డుల్లో, ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో వందలాది మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసింది. ఆరా బోసిన ధాన్యం కొట్టుకుపోయి రైతు కంట కన్నీరు మిగిలింది. గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, హుస్నాబాద్, చిగురు మామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి , ఎలుకతుర్తి , అక్కన్నపేట మండలాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో జరిగిన నష్టంపై ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఏరియల్ వ్యూ ద్వారా హుస్నాబాద్ మార్కెట్ యార్డు మొత్కులపల్లి లో వాగు దాటుతుండగా దంపతులు గల్లంతు అయి మృతి చెందిన ప్రాంతాన్ని కొత్తపల్లి లో వరద ఉధృతికి కొట్టుకుపోయి వ్యక్తి మృతి చెందిన ప్రాంతాలను ,తెగిపోయిన రోడ్లు , కల్వర్టులను , పూర్తిగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. రికార్డు స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తున్న బస్వాపూర్ మోయ తుమ్మెద వాగు పరిశీలిస్తారు. అనంతరం జరిగే రివ్యూ మీటింగ్ లో జరిగిన నష్టంపై అధికారులతో సమావేశంలో చర్చించనున్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31

మైసంపల్లి హనుమంతరావు ఆదేశాలతో ఈరోజు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నేరేడ్మెట్ క్రాస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి



నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్వార్ ప్రసాద్ ఇందిరా చంద్రశేఖర్ పి చంద్రశేఖర్ చిర్రా రాజలింగం పి యాది ప్రవీణ్ జాన్సన్ రాఘవన్ ప్రభ చెన్నారెడ్డి మోహన్ నర్సింగ్ రావు చార్లీ యాదవ్ మహేష్ కృష్ణ రాజేష్ సప్తగిరి కాలనీ కృష్ణ అజయ్ పాస్టర్ రాజు మనోజ్ డిమ్మి మహిళా నాయకురాలు సుధా నాయుడు మల్లిక కవిత సుధా లక్ష్మి విజయలక్ష్మి కోటేశ్వరి శ్రీలత మొదలు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

**కళాశాల బంద్ కు బీసీ ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ మద్దతు**

**బీసీ ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 31

ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు అడిగినందుకు కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయడం ఏంటని బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వం విజిలెన్స్ తనిఖీల పేరుతో భయపెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తు నవంబర్ 3 నుండి నిరవధిక బంద్ కు పిలుపునివ్వగా ప్రభుత్వం ఫీజు బకాయిల నిధులు నిర్వీర్యం అవుతున్నాయని ప్రైవేట్ కళాశాలల యుజమాన్యలను బ్లాక్మెయిల్ చేస్తుందని



విమర్శించారు.రాష్ట్రంలో 8వేల కోట్ల పెండింగ్ ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక రూపాయి కూడా విడుదల చేయలేదు అని ఆరోపించారు.

# డి ఎ పి సి యు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

అంతర్జాతీయ యువజన దినోత్సవం 2025 లో భాగంగా తారక రామ్ నగర్ లో డిస్ట్రిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ సాయి శోభ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పైన అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రతి సంవత్సరము ఎయిడ్స్ మహమ్మారిని నియంత్రించడం కొరకు చేపడుతున్నటువంటి



కార్యక్రమాలను వివరించారు ఈ కార్యక్రమంలో పి ఓ డి టి టి డాక్టర్ వీణ, డాక్టర్ నిరోషా, డాక్టర్ నిఖిత, డి ఏ పి సి యు డిస్ట్రిక్ సూపర్వైజర్ సంపత్ అయ్యా, మరియు స్నిగ్ధ స్వచ్ఛంద సంస్థ కే భాను కుమార్, ముత్యాలు, చంద్రమౌళి, నరసింహ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విజయవంతం

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్31

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు యువత క్రీడాకారులు పోలీస్ అధికారులు సిబ్బంది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో విద్యార్థులు, యువత పోలీస్ అధికారులు సిబ్బందితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్





చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆయన ఆలోచనలు స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని ఎస్పీ పేర్కొన్నారు యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి జాతి ఐక్యతకు పునరంకితమై మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.

# చట్ట బద్ధత లేని లంబాడలను ఎస్టీల జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్

**నవంబర్ 23 చలో ఉట్నూర్ ఆదివాసీల భారీ బహిరంగ సభ ఏర్పాటు**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31

ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదం తో ఎస్టీ జాబితా నుండి లంబాడలను



తొలగించాలనే ఏకైక డిమాండ్ తో నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పేరిట భారీ బహిరంగ సభకు ఆదివాసీ అన్ని సంఘాల సమన్వయ కర్త మెస్రం దుర్గు(జిల్లా మేడి)పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఆదివాసులు పెద్ద మొత్తం లో ఆదివాసీ ప్రజలు తరలి రావాలి అని తెలియచేస్తున్నాము. ఆదిలాబాద్ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ గా పేరు పొందింది అలాంటిది ఉట్నూర్ సభకు భారీ నుంచి అతి భారీగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయగలరు. ఈ సభకు అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు కలిసి పని చేయాలనీ ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము

ఈ కార్యక్రమంలో,పెందోర్ దాదిరావు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, సెడ్మాకి రామారావు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు, రాయి సిడం జంగు ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు, ఉసదర్శన్ తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు%డ% ప్రధాన్ సంఘం జిల్లా అధ్యక్షులు,ముకడే విష్ణు అంద్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు,సిడాం జంగు దేవ్ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,కనక గణేష్ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడవి ఆనంద్ రావ్ జిల్లా రాయి సెంటర్ కోశాధికారి కారి,మెస్రం మనిక్ రావు తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు,నైతం చిత్రు పటేల్ మత్తడి సర్మేడిపూర్య చిత్రు తుడుందెబ్బ ఇంద్రవెల్లి మండల అధ్యక్షులుఆడ శ్రీరం తుడుందెబ్బ నార్నూర్ మండల అధ్యక్షులు,పెందోర్ త్రిమూర్తి తుడుందెబ్బ ఉట్నూర్ మండల అధ్యక్షులు,పెందోర్ మహేందర్ ఆదివాసీ విద్యార్థి సంఘం సిర్పొంద మండల అధ్యక్షులు,మెస్రం మోతిరాం తుడుందెబ్బ నార్నూర్ మండల ఉపాధ్యక్షులు,పూసం దేవరావు జాందా రాయి సెంటర్ గితేదారితదితరులు పాల్గొన్నారు

# మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ.

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..**

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న, అన్నదాతలను ప్రోత్సహించండి : కోనా నరసింహారావు, కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ చైర్మన్. మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో "ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం" లో భాగంగా ఈరోజు శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ కోన నరసింహారావు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల



దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి కోనా జగదీశ్వర రావు జ్ఞాపకార్థం,ధర్మపత్ని కోన ఝాన్సీ లక్ష్మి ,కోనా గోపాల కేశవకుమార్, ధర్మపత్ని జోస్న , కోనా సత్యనారాయణ గుప్తా జ్ఞాపకార్థం ధర్మపత్ని లక్ష్మీకాంతమ్మ ,కోనా నరసింహారావు ,ధర్మపత్ని లక్ష్మి సావిత్రి ,డోకుపర్తి ప్రసాద్ , ధర్మపత్ని సరస్వతి , కుమారుడు కోడలు ప్రతాప్ కుమార్ మాధవి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కపిలవాయి జగన్మోహన్రావు, గుండెల సూర్య ప్రకాశరావు,కాజా చక్రధర్ రావు, కొల్లా శ్రీనివాసరావు, బవిరిశెట్టి సాంబశివరావు,పల్లపోతు గోపాలకృష్ణమూర్తి గారు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్,లీలావతి గారు, నేరెళ్ల శ్రీనివాసరావు, కాజా శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, కోనా శ్రీనివాసరావు అనుముల జమలయ్య, ధర్మపత్ని మంగతాయారు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలను దేవ్యాలయం కమిటీ సత్కరించడం జరిగినది. అన్నదాన కార్యక్రమం చేయదలుచుకున్న వారు సంప్రదించవలసిన సెల్ నెంబర్స్ : 9848677901, 9440162180, 9440005189,9440197581

# పోతినేని నిజం తెలుసుకొని మాట్లాడాలి

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

హత్య రాజకీయాలకు కాంగ్రెస్ దూరం
సామినేని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి
హత్యను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు.

సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్య అత్యంత దురదృష్టకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. హత్య చేసిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి హత్య రాజకీయాలు తెలియని తేజ ప్రజల అభివృద్ధికి కృషి చేయడమే



తెలుసునని సిపిఎం పార్టీని విమర్శించారు. సిపిఎం పార్టీ తన ఉలికి కోసమే హత్య రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. నిజాలు బయటికి వచ్చిన తర్వాత పోతినేని చేసిన ఆరోపణ ఎలా సరిదిద్దుకుంటారో మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విచారణ చేపట్టి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీపై సిపిఎం నాయకులు చేసిన ఆరోపణను మండల పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి ఆరోపాలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య జరిగినప్పుడు సంయమనం పాటించాలని ,నిజా నిజాలు తెలిసిన తర్వాత స్పందించి మాట్లాడాలి గాని హత్య రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడ్డం ఏమిటని నాయకులను ప్రశ్నించారు. ఇప్పటికీ సామినేని రామారావు హత్య పట్ల మండల కాంగ్రెస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాతర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరిరావు, పార్టీ మండల నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, ఓర్సు వీరభద్రం, బందెల నాగార్జున, తూము కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు, ఇటుకరాల లెనిన్, చాట్ల చంద్రం, తిరుపతి యాదయ్య, తాళ్లూరు బాలాజీ, షేక్ బాషా, కాకర్ల బాబు పాల్గొన్నారు.

# అందరికీ కూడ రాష్ట్రీయ ఏక్తా దివస్ శుభాకాంక్షలు రన్ ఫర్ యునిటీ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**

ఉక్కు మనిషి, భారతదేశపు మొట్టమొదటి ఉప ప్రధానమంత్రి మరియు స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటిహోమ్ మినిస్టర్, స్వతంత్ర సమరయోధుడు, రాజకీయ నాయకుడు అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జన్మదిన వేడుకను పునస్కరించుకొని ఈరోజు ఉదయము ఆరున్నర గంటలకు కుషాయిగూడ ఎసిపి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో కుషాయిగూడ మరియు నేరేడ్మెట్ పోలీస్ వారు ""రన్ ఫర్ యునిటీ"లి నినాదంతో రాధిక ఎక్స్ రోడ్డు నుండి సిపి ఆఫీస్ రాచకొండ



వరకు 2 కె రన్ నీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దేశ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన ఇంటర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర మరియు పాపులర్ సింగర్ సాహితి పాల్గొనడం జరిగినది. నేరేడ్మెట్ కుషాయిగూడ పరిధిలోని సిటిజన్స్, యూత్, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది సుమారు 300 మంది హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసీపీ వెంకట్ రెడ్డి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని వివరిస్తూ దేశంలో 560 సంస్థానాలకు పైగా స్వతంత్ర భారతదేశంలో విలీనం చేసి స్వతంత్ర అనంతరం బిస్మార్క్ ఆఫ్ ఇండియా గా పేరు పొంది స్వతంత్రానికి పూర్వం 1928 సంవత్సరంలో బార్డోలి సత్యాగ్రహం లో పాల్గొని సర్దార్ అనే బిరుదుని సంపాదించిన గొప్ప వ్యక్తి అని భారతీయులమంతా అతని ఇచ్చిన స్ఫూర్తితో ఐక్యతతో ఉండాలని సూచించినారు

## జాతీయ ఐక్యత దినోత్సవం, భీమారంలో 2కె రన్ నిర్వహించిన పోలీసులు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్31:**





సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని భీమారం మండల కేంద్రంలో శు క్రవారం రోజున శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వేణు చందర్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహి ంచారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీరాంపూర్ సిఐ డి. వేణు చందర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల565 సంస్థానాలు భారతదేశంలో విలీనమైనయని, నేడు భారతదేశం పటిష్టంగా ఉందని ప్రజలందరూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి, దర్శనాల రమేష్, కట్ట నాగరాజు, నల్లాల రాజలింగు, ఫక్రుద్దీన్, అనపర్తి రమేష్, కామెరనరేందర్, గుడిమల్ల నరహరి, బండి సాయి కృష్ణ, వివిధ గ్రామాల యువకులు, పాల్గొన్నారు

# రన్ ఫర్ యూనిటీ నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 31**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణఈ కార్యక్రమం లో విద్యార్థులు యువత ప్రజలు క్రీడాకారులు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారుసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా 2%ని% రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు




ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూసర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని దేశ ఐక్యత సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆయన ఆలోచనలు స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారుఈకార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం రూరల్ మండల విద్యాధికారి కిషన్ ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకల సందర్భంగా

## 2కె రన్ నిర్వహించిన జన్నారం పోలీస్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**





జన్నారం మండలం లో భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు సందర్భంగా జన్నారం పోలీస్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్ నుంచి ధర్మారం చౌరస్తా వరకు విజయం ఆలింగనం చేసుకున్న '2 కే రన్' కార్యక్రమం, ప్రజల్లో స్ఫూర్తితో పాటు ఆరోగ్యంపై అవగాహన పెంచే గొప్ప వేదికగా నిలిచింది. సిఐ రమణమూర్తి. ఏఎస్ఐ గొల్లపల్లి శ్రీనివాస్. రాథోడ్ ఉమేష్. ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పోలీస్ శాఖ సిబ్బందితో పాటు, యువత, మండల ప్రజలు, బాలుర ఉన్నత ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల కు చెందిన విద్యార్థులు పి.డి. రాథోడ్ గణేష్. విభిన్నంగా పాల్గొన్నారు.ప్రజలందరినీ చిత్రంగా ఆకర్షించిన ఈ 2కే రన్‌లో పోలీసులు ముందుండి జాగ్రత్త వహించారు. యువతతో విద్యార్థులతో కలసి ప్రతి అడుగులో ఆరోగ్య ప్రాధాన్యతను నినదిస్తూ, సమాజానికి ఒక నూతన ఆశ చూపించే ప్రయత్నంగా మార్కంచేసుకున్నారు. విద్యార్థుల ఉత్సాహంతో కూడిన సందడిగా మారారూ ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి "మాట్లాడుతూ సమాజ భద్రత కూడా ఆరోగ్యంతోనే సాధ్యమౌతుందనీ, ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నదే మా ఆకాంక్ష" అన్నారు. సిఐ రమణమూర్తి. ఏఎస్ఐ గొల్లపల్లి శ్రీనివాస్. ఏఎస్ఐ రాథోడ్ ఉమేష్. పోలీస్ శాఖను ఇలాంటి ఆరోగ్యపరమైన సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకొచ్చి, ప్రజలకు అత్యుత్తమ ఆదర్శంగా నిలిచారు. పోలీసులు భద్రత మాత్రమే కాదు, సమాజంలో ఆరోగ్యవంతమైన వాతావరణానికి తోడ్పడే నాయకులు" అని లోకల్ యువత అభిప్రాయపడగా, విద్యార్థులు పోలీసులు చూపించిన ప్రోత్సాహాన్ని హర్షంతో స్వీకరించారు? ఈ2కె రన్ వ్యవస్థాపిత పోలీస్ పబ్లిక్ సంబంధాన్ని మరింత బలపరిచింది. ఆరోగ్య మైన తెలంగాణను లక్ష్యాన్ని సాకారం చేయడంలో ప్రతి ఒక్కరికీ వీరు ముందున్న స్ఫూర్తిదాయక శక్తిగా మారుతారని ప్రజలు వెల్లడించారు?మొత్తానికి, జన్నారం పోలీసుల చొరవ ప్రజల్లో నూతనోత్సహం వాటిల్లింది నాటింది. ఆరోగ్యంతో సాగే మార్గానికి చక్కటి ఆరంభంగా '2కె రన్' నిలిచింది? అంటూ స్థానిక ప్రజలు అంటున్నారు

## హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**



చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సిపిఎం నాయకులు శ్రీ సామినేని రామారావు గారిని పాశవికంగా హత్య చేయటాన్ని టీడీపీ తీవ్రంగా ఖండిస్తున్నది ప్రజాస్వామ్యంలో హత్యారాజకీయాలకు తావులేదని నేరస్తులను కఠినంగా శిక్షించాలని టీడీపీ కోరుతున్నది.
డాక్టర్ వాసిరెడ్డి రామనాథం
ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ కన్వీనర్

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో పాల్గొన్న సిపి గౌస్ ఆలం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, అక్టోబర్ 31**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా కరీంనగర్ మస్జిద్ ఈ కౌసర్ ముఫ్తీ సాదిక్ హుస్సేన్ కశ్మీ , పీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పోలీస్ బృందానికి ప్రార్థనలు చేసి అమరులైన కుటుంబాలను గుర్తుచేసుకొని వారి త్యాగాలు మరువలేని గత 15 సంవత్సరముల నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ ప్రార్థనలు ఇక్కడ జరుపుకుంటామని వారు తెలిపారు. అనంతరం పీస్ కమిటీ సభ్యుడు అబ్దుల్ గఫర్ మాట్లాడుతూ శాంతియుతమైన వాతావరణంలో కరీంనగర్ జిల్లా ముందుందని,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆధ్వర్యంలో చక్కటి వాతావరణం నెలకొందని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం అక్టోబర్ 21 నుండి దేశవ్యాప్తంగా జరుపుకుంటామని అన్నారు.ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలమే ఈరోజు దేశం ప్రశాంతంగా ఉందని ఆయన అన్నారు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మస్జిద్ సందర్శించే భాగ్యం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.అమరవీరుల సంస్మరణ పోలీస్ కుటుంబాల కోసం ప్రార్థనలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ప్రెసిడెంట్ డాక్టర్ యూనిస్, పీస్ కమిటీ సభ్యులు ఇమ్రాన్ , తిమోతి జయరాజు పాస్టర్లు దయాకర్ . జాన్,విల్సన్ లు, ఇన్స్పెక్టర్లు రామచందర్ రావు,సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం, గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి, వెదజల్లుతున్న దుర్వాసన,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31:**



జైపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి చెందడంతో, దానిని తొలగించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల జాతీయ రహదారి63 పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు, గురుకుల పాఠశాల విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులు తీవ్ర మైన దుర్వాసనకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, జైపూర్ మండల కేంద్రంలోని పరిస్థితి ఈ విధంగా ఉంటే గ్రామాల్లో గ్రామాల్లో ఇంకా దారుణమైన పరిస్థితిలో ప్రజలు ఎదుర్కొంటున్నారు, ఇలాంటి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు

# మునీరాబాద్ లో సర్దార్ వల్లభబాయి పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఈటల రాజేందర్.

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

- పరాయి పాలన నుండి భారత జాతి విముక్తి కోసం, స్వతంత్రం కోసం, స్వేచ్ఛ కోసం ఎంతో మంది బలిదానాలు చేశారు.
- లక్షల సంఖ్యలో జైళ్లలో మగ్గారు.
- ఎంతో మంది త్యాగాల వల్ల ఈ రోజు మనం ఈ స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నాం.
- భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా అనేక సంస్థానాలు ఉంటే వాటిని విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన వారు సర్దార్ వల్లభబాయి పటేల్ .
- కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సంస్థానాలు విలీనం కాకపోతే తెచ్చుకున్న స్వాతంత్రానికి ఫలితం ఉండదని విలీనం చేశారు.
- ఉక్కు మనిషి అని పేరు తెచ్చుకున్నారు.
- నిజాం నికృష్ట పాలన నుండి మనలను విముక్తి చేశారు.
- దేశాన్ని ఐక్యం చేసిన, దేశ ఆత్మగౌరవ



బావుటా ఎగురవేసిన సర్దార్ వల్లభబాయి పటేల్ గారి 150 జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నాము.

- జయంతి వర్ధంతులు ఊరికే జరుపుకోవడం కాదు.. వారి ఆశయాలను గుర్తు చేసుకొని భావితరాలకు అందించాలి.
- ఈనాడు యువత కంప్యూటర్, సెల్ ఫోన్ మోజులో పడి మన స్వతంత్ర గొప్పతనాన్ని మర్చిపోతున్న తరుణంలో ఇవి అవసరం.
- ఇప్పటికీ భారత దేశం కలిసి ఉంది అంటే దానికి కారణం మన సంస్కృతి సాంప్రదాయాలు.
- సర్వేజనా సుఖినోభవంతు అనేది మన సిద్ధాంతం.
- ఒకనాడు విశ్వగురు స్థానంలో ఉన్న భారత్ మళ్ళీ ఆస్థానం సంపాదించుకోబోతుంది.
- కొంతకాలం క్రితం భారత్ అంటే చిన్న చూపు ఉండేది.
- కానీ ఈనాడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మనకు గౌరవం ఉంది.
- ప్రపంచంలో దేశానికి ఆకలి అయినా అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదిగింది.
- ఎక్కడ సమస్య వచ్చిన మోడీ మధ్యవర్తిత్వం వహించాలని కోరుతున్నారు.
- అమెరికాలాంటి దేశం అదరగొడితే బెదరగొడితే లొంగేది లేదని సవాలు విసిరి భారత జాతి గొప్పదనం చాటి చెప్పిన మహనీయుడు నరేంద్ర మోదీ.
- ఉక్కు మనిషి పటేల్ గారి స్ఫూర్తి తో ముందుకుసాగాలని ప్రతి ఒక్కరినీ కోరుకుంటున్నాను.

# చొప్పదండిలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా దినోత్సవంను ఎస్సై నరేష్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా స్కూల్ విద్యార్థులతో జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంలో ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న జరుపుకోవాలని భారత ప్రభుత్వం గుర్తించి తేదీ: 24.10.2014 నాడు ప్రకటించిందని. ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని దేశ చరిత్రలోనే అత్యంత సంక్లిష్ట సమయంలో, విభజన పరిస్థితులలో ఆయన కృషి మరువలేనిది దేశ సమైక్యత కోసం




దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిదిఅని బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసారని. సమైక్య భారత నిర్మాతగా ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారని తెలపడం జరిగింది. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని విద్యార్థులతో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శరత్ చంద్ర ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్. కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ భార్గవి, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుచేస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టం

**ఆడపిల్లలను వేధిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి**
**సమస్యపై నిమిషాల్లోనే స్పందించి నిందితుడుపై చర్యలు తీసుకునేలా చేశాం**
**విద్యార్థులను వేధించిన ఘటనలో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**సోదరుడిలా అండగా నిలుస్తా**
**విద్యార్థులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
ఆడపిల్లలను వేధిస్తే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరించారు. మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన



ఘటనలో శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో ఉన్న సమస్యల గురించి తనకు సమాచారం ఇవ్వాలని, పెద్దన్నలా అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిమిషాల్లోనే నిందితుడైన అటెండర్ను, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన హెచ్ఎం ను సస్పెండ్ చేయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తాసిల్దార్ అంబటి రజిత, ఎండివో రామ్, ఎంఈఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,పడాల రాజన్న, సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రోమాల రమేష్, పడితపల్లి కిషన్, రాచమల్ల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, కర్ర బాపు రెడ్డి, నగేష్, మహేష్, ఆనంద్, ముచ్చ శంకరయ్య, మంత్రి మహేందర్, గంగాధర ప్రవీణ్, మ్యాక వినోద్ వంగల శ్రీనివాస్ రాజు, తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భద్రాచలంలో రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు .

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 31 బ్యూరో చీఫ్**
టెంపుల్ టౌన్ భద్రాచలం
భద్రాచలంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం"ను పురస్కరించుకుని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ %-% 2కే రన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ రన్ భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుండి జూనియర్ కళాశాల గ్రౌండ్



వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత ఐక్యతకు ప్రతీక అని, ఆయన స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి శివనాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సిఐ నాగరాజు, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ 2వ కమాండెంట్ ప్రీత సి, ఎస్ఐ సతీష్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ జవాన్లు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పరుగెత్తారు. రన్ ఫర్ యూనిటీ ద్వారా ఐక్యత, సోదరభావం, దేశభక్తి విలువలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

**ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు**

అమరావతి: పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. విశ్రాంత ఉద్యోగులకూ ఈహెచ్ఎస్ స్కీమ్ కింద వైద్య సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది. 2020 జనవరి 1 తర్వాత రిటైరైన వారు, ఇకపై ఉద్యోగవిరమణ పొందినవారికీ దీన్ని వర్తింపజేయనున్నారు. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే జీవితాంతం ఉచిత వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విశ్రాంత ఉద్యోగి జీవితభాగస్వామికి సైతం ఉచిత వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్టీసీ ఆస్పత్రుల్లోనూ ఉచిత వైద్యం, మందులు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఘనంగా 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150జయంతి కార్యక్రమం జరిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేయడంలో ఎంతో పాటు పడ్డాడని మరియు స్వాతంత్ర తెలంగాణ ఏర్పడడంలో తనకృషి ఎంతో ఉందని తెలిపారు. దేశాన్ని సంఘటితం చేయడంలోఆయన చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును రాష్ట్రీయ ఏక్తా దివస్ గా పరిగణించింది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం జగన్, రాజేశం, మౌనిక, రేఖ,వందన, సతీష్ , లావణ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి

**రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి**
**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 31 నల్గొండ జిల్లా.దేవరకొండ**
నల్గొండ జిల్లా వ్యాప్తంగా మెంథా తుపానుతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి, లేదంటే ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ తుపాన్ ఊహించలేనిది, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిది అని ఆయన అన్నారు.ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు అని ఆయన పేర్కొన్నారు.ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని పేర్కొన్నారు.రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు.యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను నిజంగా ప్రేమిస్తే, వెంటనే నష్టపరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని డిమాండ్ చేశారు.మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖరారు అంటున్న జూబ్లీహిల్స్ ప్రజలు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 31 నల్గొండ జిల్లా**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ లో స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తూ నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లని అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల ఆశయాలు ఆకాంక్షలును నెరవేర్చగల శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. పదేళ్లలో రేషన్ కార్డు ఇచ్చారా, సన్న బియ్యం ఇచ్చారా, డబుల్ బెడ్రూం ఇచ్చారా అని ప్రజలను అడిగితే ప్రజలే 'లేదు' అని చెబుతున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా నిలిచే పార్టీ. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు కానీ బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకున్నారు. ఆ దోపిడి భరించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తిరిగి తీసుకోవచ్చారు.అభివృద్ధి, సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే.జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది.యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది.



## కందుకూర్ తహసీల్దార్ కార్యాలయం లో ఆర్టీఐ బోర్డు ఎక్కడ...?

**కందుకూర్ న్యూస్ అక్టోబర్ 31(జనసముద్రం) రంగారెడ్డి జిల్లా**
పౌర సమాచార అధికారి ఎవరు..?
సహాయ పౌర సమాచార అధికారి ఎవరు..?
అప్పిలేట్ అధికారి ఎవరు...?
వజ్రయుధం లాంటి చట్టానికి తూట్లు
సమాచార హక్కు చట్టం బోర్డు పెట్టరు
దరఖాస్తు పెట్టిన సమాచారం ఇవ్వరు
సామాన్యునికి వజ్రయుధమైన సమాచార హక్కు చట్టానికి తహసీల్దార్ కార్యాలయం తూట్లు పొడుస్తుంది.
ఆర్టీఐ 2005 ప్రకారం సామాన్యులు చట్టానికి లోబడి ఏ సమాచారాన్ని అయినా పొందే అవకాశం కల్పించింది. ఈ చట్టం లో భాగంగానే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చట్టం బోర్డు వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనల్ని అధికారులు ఉల్లంగిస్తున్నారు. ముఖ్యంగా నిత్యం ప్రజలతో మమేకం అయ్యే తహసీల్దార్ కార్యాలయం లో బోర్డులు ఏర్పాటు చేయడం లో నిర్లక్షం వహిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో అవగాహన కల్పించే బోర్డు ఏర్పాటు చేయాలనీ చట్టం సూచిస్తుంది. చట్టం లోని సెక్షన్ 4(1)బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం దాని కార్యకలపల గురించి తెలిపే సమాచారన్ని ప్రజల అవగాహనా కోసం ప్రదర్శించాలి.
ఎంఆర్పిఎస్ నాయకులు కంద పెద్ద నర్సింహా పలు మార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,నవంబర్, 01.2025

# మొంథా తుఫాను బాధితులకు బియ్యం నిత్యావసర సరుకులు ఉచిత పంపిణీ





**గన్నవరం, అక్టోబర్ 31 (జనసముద్రం ప్రతినిధి సురేష్)**
గన్నవరం నియోజకవర్గం,ఉంగుటూరు మండలం ముంథా తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామంలో ఉచితంగా బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సహాయక కార్యక్రమం పెద్ద అవుటపల్లిలోని స్థానిక రేషన్ షాపు నందు గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలో జరిగింది. తుఫాను కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో ఈ పంపిణీని చేపట్టారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మున్న రామకృష్ణ, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ సెక్రటరీ కుందేటి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ గొట్టుముక్కల కృష్ణారావు, మాజీ పాలకేంద్ర అధ్యక్షులు యార్లగడ్డ విజయ్ బాబు తదితరులు పాల్గొని బాధితులకు సరుకులు పంపిణీ చేశారు.
తుఫాను బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే ఈ పంపిణీ కార్యక్రమం జరిగిందని నాయకులు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గన్నవరం బిజెపి ఆఫీసులో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



**గన్నవరం, అక్టోబర్ 31 (జనసముద్రం ప్రతినిధి సురేష్)**
గన్నవరం బిజెపి ఆఫీసులో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి ఆధ్వర్యంలో,గన్నవరం మండల అధ్యక్షులు నీలం అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధునిక భారత నిర్మాణంలో చేసిన అపూర్వ కృషిని స్మరించారు.562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఏకీకరణకు అమూల్యమైన సేవలు అందించిన పటేల్ త్యాగం, నాయకత్వం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని గుర్తు చేశారు.
కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాదెండ్ల మోహన్,ఎఎంసి డైరెక్టర్ కానూరు శేషమాధవి,అసెంబ్లీ కన్వీనర్ కురుమద్దాల ఫణికుమార్,ఎస్సీ మోర్చా మాజీ వైస్ ప్రెసిడెంట్ మేడూరి శేషబాబు,నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోతే దుర్గారావు,మండల సెక్రటరీ పస్తం ప్రసాద్,మండల జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణ,ఉంగుటూరు మాజీ మండల అధ్యక్షులు రామ్ కోటి, గన్నవరం మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ పాము సిద్ధూ,అలాగే కొల్లి శ్రీను,అబ్బురి జాన్,అప్పల ఆనంద్,చంటి బాబు,నాగరాజు,చిన్నం రాము,రేమాలి అంజలి,మామిడి అనూష తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా రోహిత్-శిరీష వివాహానికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్.





**గన్నవరం, అక్టోబర్ 31 (జనసముద్రం ప్రతినిధి సురేష్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుని కుమారుడు,సినీ నటుడు నారా రోహిత్ వివాహం గురువారం రాత్రి హైదరాబాద్‌లోని అజీజ్ నగర్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ వివాహ వేడుకకు ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్ల గడ్డ వెంకట్రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.
నారా రోహిత్ శిరీషల వివాహ బంధం నిండు నూరేళ్లు సంతోషంగా సాగాలని,వారి దాంపత్య జీవితం కలకాలం ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మనస్ఫూర్తిగా ఆశీర్వచనాలు అందించారు.
ఈ వేడుకలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు ఇతర ప్రముఖ రాజకీయ నాయకులతో ముచ్చటించారు .సహచర ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, పులవర్తి నాని, బ్రహ్మారెడ్డి,యరపతినేనిశ్రీనివాసరావు,ఎమ్మెల్సీశ్రీకాంత్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు,మాజీ మంత్రి దేవినేని ఉమా తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఒకరినొకరు పలకరించుకుంటూ
కొద్దిసేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. నారా రోహిత్‌వివాహానికియార్లగడ్డవెంకట్రావు హాజరుకావడం, నూతన వధూవరులను ఆశీర్వదించడం ద్వారా నారా కుటుంబంతో తమకున్న సత్సంబంధాలను మరోసారి చాటుకున్నారు.

# దశమి సందర్భంగా శ్రీ అయ్యప్పస్వామి వారికి 18 రకాల ద్రవ్యాలు తో అభిషేకం





**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:31**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం శుక్రవారం దశమి సందర్భంగా సత్తి వీరెడ్డిస్వామి సత్తి వీరరాఘవరెడ్డిస్వామి కుమారుడు సత్తి సత్యనారాయణ రెడ్డి స్వామి అయ్యప్పస్వామి వారికి 18 రకాలు పండ్ల రసాలు తోను 18 రకాల పూజాద్రవ్యాలు తోను 18 రకాల డ్రైఫ్రూట్స్ తోను స్వామివారికి అభిషేకించారు.అలాగే స్వామి వారిని స్వామి వారి మందిరంను వివిధ రకాల పుష్పములుతోఅలకరించారు.అభిషేకం అనంతరం స్వాములు అందరికి ప్రసాద వితరణ చేశారు

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 16వ రోజు అన్నదానం సందర్భంగా గోలుగూరి చంద్రారెడ్డి శ్రీమతి లక్ష్మీదంపతులు చేతులు మీదగా స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:31**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.16వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా గోలుగూరి చంద్రారెడ్డి శ్రీమతి లక్ష్మీ దంపతులు వారి కుమారుడు అమ్మిరెడ్డి శ్రీమతి నాగ శిరీష దంపతులు వారి అల్లుడు మేడపాటి వెంకటరెడ్డి శ్రీమతి మంజు వారి మనవళు 1.చంద్రాశ్రీకౌశిక్ రెడ్డి,2.సాయిశ్రీవర్షిత్ రెడ్డి,3.సోమశేఖర్ రెడ్డి,సంపత్ లక్ష్మీ నారాయణరెడ్డి మరియు వారి కుటుంబసభ్యులు తో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు..

# వరికెపూడిసెల సాధన సమితి ఆధ్వర్యంలో మాచర్ల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన ప్రజా సంఘాల నాయకులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 31:**
పల్నాడు జిల్లా మాచర్ల మండల తహశీల్దార్ కి వరికెపుడిసెల సాధన సమితి పల్నాడు రైతులు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు కలిసి శుక్రవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత 70 సంవత్సరాలుగా వరికెపూడిసెల ప్రాజెక్టు నిర్మించాలని అనేక సందర్భాలలో రైతులు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.
ఈ కార్యక్రమాలకు స్పందించి ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేశారు. కానీ ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీని ఫలితంగా దాదాపు 80 వేల ఎకరాలకు సాగునీరు లేక ఆఖరికి త్రాగునీరు కూడా లేకఎగువపల్నాడుప్రజలుఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కృష్ణా నదికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండి కూడా త్రాగడానికి నీళ్లు దొరకని పరిస్థితి. ఎందుకంటే ఈ ఎగువ పల్నాడు ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.
ఇక్కడ రైతులు దాదాపు 1500 అడుగుల లోతు వరకు బోర్లు వేసిన చుక్క నీరు పడక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరికొందరు రైతులు వలసలు వెళ్ళిపోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎడారిగా మారే పెనుప్రమాదం పొంచి ఉంది.
కావున వరికపుడిసెల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించి ఎగువ పల్నాడు ప్రజల నీటి కష్టాలు తీరుస్తారని ఆశిస్తున్నామని కోరారు.
ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు జార్జి, సిపిఐ టౌన్ కార్యదర్శి మిద్దె పోగు బాబురావు, మాజీ డిప్యూటీ డీఈవో గాదె రామకృష్ణారావు, శ్రీ వీరబ్రహ్మేంద్ర ప్రజా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గురజాల అప్పారావు, బత్తుల వీరయ్య యాదవ్ (మాజీ సర్పంచి), కోనంకి సాంబయ్య యాదవ్, సిపిఎం డివిజన్ కార్యదర్శి బండ్ల మహేష్, కొక్కెర సురేష్ బాబు, జరపరాల సుధాకర్ నాయక్, డి లింగయ్య , బండారు శ్రీను, పి జయ రావు,టి సత్యం, పాటి శ్రీరాంమూర్తి, సిహెచ్ సాంబిరెడ్డి, ఎం గోవిందా రెడ్డి, సింగాల విజయరాజు,.పల్నాడుశ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో ప్రాజెక్టు రహస్య సర్వే పత్రాలు, చూపిస్తున్న భాదితగిరిజనులు, చిన్నయ్య పడాల్



**జనసముద్రం న్యూస్,అక్టోబర్, తేది31**
అల్లూరి జిల్లా పాడేరు హైడ్రో, పవర్ ప్రాజెక్టుపంపు స్టోరేజ్ బాధిత గిరిజనులు నాయకులు పైన క్రిమినల్ కేసులు పెడతామని అల్లూరు జిల్లా కలెక్టర్‌దినేష్‌కుమార్‌వాక్యాలనువెనక్కి తీసుకోవాలని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు కన్వీనర్, బోనంగి చిన్నయ్య పడాల్, కో కన్వీనర్ వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ జిల్లా కలెక్టర్ ను కోరారు, ఎర్రబొమ్మల పంచాయతీ, ఏర్రా పల్లి గ్రామంలో ప్రాజెక్టు బాధిత గిరిజనులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన అల్లూరి జిల్లా కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంప్ స్టోరేజ్ ల నిపుణుల కమిటీతో జిల్లా కలెక్టర్ సమావేశం అయిన విషయం అందరికి తెలిసిందేనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టులు పేరుతో పోరాటాలు చేయడాన్ని తప్పుబడుతూ పాల్గొంటున్న నాయకులు మీద క్రిమినల్ కేసులు పెడతామని పత్రికల ముఖంగా జిల్లా ఎస్పీ పక్కన పెట్టుకొని జిల్లా కలెక్టర్ అనడాన్ని తప్పు పట్టారు, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 భూ బదలాయింపు చట్టం ఉన్నప్పటికీ గిరిజన ప్రాంతంలో ఉన్న భూభాగమంతా ఖనిజాలు ప్రాజెక్టుల పేరుతో తమ కళ్ళముందే ఆదివాసులు భూములు కోల్పోతున్నప్పుడు రక్షించుకోవలసిన బాధ్యత చాటి గిరిజనులకుగా మాకు లేదా అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ హక్కు ఉందని ఆదాని నవయుగ షిరిడి సాయి ఎలక్ట్రికల్ ప్రైవేట్ కంపెనీలకు జీవోలు ఇచ్చి రహస్యంగా సర్వే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు,
కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా స్థానిక గిరిజన ఉపాధి చూపిస్తామని పత్రికముఖంగా హామీ ఇచ్చారని మా ప్రాంతంలో మా ఉద్యోగాలే మాకు లేనప్పుడు ప్రైవేట్ కంపెనీలకు ఉద్యోగాలు వస్తాయా! అని అడిగారు, పోలవరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు ఎత్తు తగ్గించాలని గిరిజనులు ఎన్ని పోరాటాలు చేసిన ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని ఇప్పుడు వరదలు వస్తే పోలవారం బాధిత గిరిజన గ్రామాలన్నీ నీట మునిగిన విషయాలు మన కంటికి కనబడలేదా అని అన్నారు,
దేశవ్యాప్తంగా ఆదివాసిలు ప్రాజెక్టులు, డాములు, ఖనిజాలు పేరుతో తమ భూభాగం విడిచి 50 శాతం మంది గిరిజనులు వలసలు వెళ్లిపోవలసి వచ్చిందని అలాగే ఒరిస్సాలో మాచ్ కాండ్ పవర్ ప్రాజెక్టు కట్టినప్పుడు ఆనాడు ఉన్న దేశ ప్రధాని
ఇందిరాగాంధీ చింతపల్లి మండలం తాజంకి ప్రాంతంలో తీసుకువచ్చారని గుర్తు చేశారు, అనంతగిరి అరకు హుకుంపేట చింతపల్లి జికె వీధి కొయ్యూరు మండలాల్లో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ పంపు స్టోరేజీలు గిరిజన చట్టాలు హక్కులకు పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నాయని ఒమండిపడ్డారు, చట్టాలు హాక్కులు కాపాడవలసిన కలెక్టర్రే పోరాటాల పైన ఉద్యమాల పైన బెదిరింపులకు దిగి క్రిమినల్ కేసులు పెడతామనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, మాట్లాడే స్వేచ్ఛ రాజ్యాంగం తమకు కల్పించిందని ఆ స్వేచ్ఛ తోనే ఈ ప్రాంతంలో ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు, అప్పుడుఉమ్మడి జిల్లా కలెక్టర్లు అందరూ గిరిజనులు అంటే చాలా అభిమానించే వాళ్ళని వినతి పత్రాల రూపంలో సమస్యలు తీసుకువెళ్లినప్పుడు చాలా ఆనందపడి సమస్యలు పరిష్కారం చేసే వాళ్ళని అటువంటి మంచి తనం ఈ కలెక్టర్ కూడఉండాలని మేము కోరుకుంటున్నామని అన్నారు, గతంలో ఉన్న కలెక్టర్ సుమిత్ కుమార్ కూడా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు పైన గిరిజనులు కల్లు కప్పి దాటవేసే సమాధానం ఇచ్చారని అన్నారు, ఇప్పుడు 459 పేజీల ఫైనల్ పిజిబుల్ రిపోర్ట్ తయారు చేసేసారని అన్నారు, గిరిజనుల పైన ఉద్యమకారుల పైన కలెక్టర్ వ్యాఖ్యలకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, ఇప్పటికే గిరిజన ప్రాంతంలో 1/70 భూ భాదలయిపుచట్టం రక్షణ లేకుండా పోయిందని, జీవో నెంబర్ 3రద్దు కావడంతో చేతికి అందవలసిన ఉద్యోగాలు మొత్తం పోయాయని, ఇప్పుడు గిరిజనులు బతుకుతున్న భూములలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పంపు స్టోరేజ్ ల పేరుతో గిరిజనులకు తమ భూభాగం నుంచి గెంటివేసే కుట్ర జరుగుతుందని రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజలంతా ఒక తాటి మీదకు వచ్చి పోరాటమే మన మార్గమని బయట సమాజానికి చాటి చెప్పాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మలు సర్పంచ్,లోత పండయ్య, ఉపసర్పంచ్, సెగ్గే సోమరాజు, తంబీలి బాబురావు, పాంగి కామరాజు.

# దర్భ గూడెం గ్రామంలో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమిల్లి న్యూస్ అక్టోబర్ 31**
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో జరిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది.
ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భగవద్గీత పై ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం. హిందువులందరినీ కించపరిచే విధంగా ఆయన మాట్లాడిన మాటలకు బిజెపి మండల కమిటీ తీవ్రంగా పరిగణిస్తుంది. మంచి చేయాల్సిన పాలకులు
ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదు అని ఆయనకు హితవు పలుకుతున్నాం. భగవద్గీత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెస్ రాజు తక్షణం ఆయన తిరుపతి దేవస్థానంలో బోర్డు మెంబర్ గా ఉండి ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదు. కనుక ఆయనను తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నుంచి తక్షణం ఆయన తీసివేయాలని మేము కోరుతున్నాం.ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ నాయకులు చాట్రాతి లీలా ప్రసాద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండపల్లి దుర్గాప్రసాద్, మండల బిజెపి ఉపాధ్యక్షులు బి .ఎస్. వి. ప్రసాద్ రెడ్డి, మండల కార్యదర్శి పులగం సుబ్బారెడ్డి,ఊకా సూర్యచంద్రరావు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, అలవాల కోటిరెడ్డి, సోమిరెడ్డి, కేతిరెడ్డి రాజకుమారి, పరెడ్డి దేవి, నాగలక్ష్మి మరియు గ్రామస్తులు
ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు

# ఐవీఎఫ్ రాష్ట్ర సలహాదారునిగా అంబికా రాజా నియామకం..

## అంబికా భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి 31**
ఏలూరు,నగరానికిచెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అంబికా గ్రూప్ సంస్థల డైరెక్టర్ అంబికా రాజా ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సలహాదారునిగా నియమితులయ్యారు.
ఈ మేరకు ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాస్ రావు ఆయనకు నియామక పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా స్థానిక అంబికా భవన్ లో గురువారం ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అంబికా రాజా ని అభినందించి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అంబికా రాజా ఆర్యవైశ్యుల అభివృద్ధికి చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపని పేర్కొన్నారు.
అంబికా రాజా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి, ఆర్యవైశ్యులకు విశేష సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా , పలువురు జనసేన నాయకులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## మంత్రిగా ప్రమాణ స్వీకారం మొహమ్మద్ అజర్వుద్దీన్.



( జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31 ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్ )

హైదరాబాద్: రాజ్ భవన్ లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహ్మద్ అజారుద్దీన్ అజారుద్దీన్ తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అజారుద్దీన్ మంత్రి అజారుద్దీన్ కు అభినందనలు తెలిపిన సహచర మంత్రులు, నాయకులు

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 'రన్ ఫర్ యూనిటీ'





(కందుకూర్) రంగారెడ్డి జిల్లా న్యూస్
జనసముద్రం అక్టోబర్ 31

భారత దేశ ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31వ తేదీన ఉదయం కందుకూర్ ఎక్స్ రోడ్డు వద్ద కందుకూర్ పోలీసుల ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కందుకూర్ సీఐ సీతారాం, ఎస్ఐ లు పరమేశ్, మహేందర్, పోలీస్ సిబ్బంది, అలాగే విద్యమయి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బాలరాజు, విద్యార్థులు, విద్యార్థినులు, యువత మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కందుకూర్ ఎక్స్ రోడ్డు నుండి కందుకూర్ గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల "రన్ ఫర్ యూనిటీ" నిర్వహించబడింది. పాల్గొన్న వారు దేశ ఐక్యత, సమైక్యతా భావాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ, "సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తి నింపే ప్రయత్నం" అని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం



జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 31

రాఘవాపూర్ జడ్పీ హైస్కూల్ రాఘవాపూర్ పూర్వ విద్యార్థి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీటీ టీచర్‌గా సేవలందించిన గందె మాధవిని పూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారుడు జే. సుధాకర్ ప్రత్యేకంగా కలుసుకొని సన్మానించారు. ఆమె మార్గదర్శకత్వంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. క్రీడారంగంలో గందె మాధవి చేసిన సేవలకు కృతజ్ఞతగా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్, రాజనర్సు, మహిళా ప్రతినిధులు భాగ్య, వాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో నాతరి శంకర్‌కి ఘన సన్మానం
## మంథేన వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం



జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 31

సింగరేణిలో 40 సంవత్సరాలు సేవలందించిన నాతరి శంకర్ 11 ఏ లో 12 సంవత్సరాలు ఏరియా వర్క్‌షాప్‌లో 28 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన ఫోర్‌మెన్ నాతరి శంకర్ పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్‌షాప్ డివైజీఎం జితేంద్రసింగ్, డివైఎస్ఈ రాజ్‌కుమార్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ పసరగొండ రామకృష్ణ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నాతరి శంకర్ 1984లో 11 ఇన్‌క్లైన్‌లో ఎలక్ట్రిషియన్‌గా ఉద్యోగంలో చేరి సుమారు 11 సంవత్సరాల పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించారు. అనంతరం పదోన్నతి పొంది ఏరియా వర్క్‌షాప్‌లో ఫోర్‌మెన్‌గా 28 సంవత్సరాలుగా సమర్థంగా బాధ్యతలు నిర్వహించారు. సహచర ఉద్యోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ అందరికీ అభిమాన పాత్రులయ్యారు అని తెలిపారు. వీరికి ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన విశ్రాంత జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ రాజ్‌కిషోర్, త్రిలోచనా రావు, పి. రాజ్‌రెడ్డి, కంది శ్రీనివాస్, ఊరడి అంజయ్య, కత్తెరసాల తెలంగాణ ఉద్యమకారుడు జై సుధాకర్‌తో పాటు కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై శివ నాంచారయ్య చీమలేరు వాగు రహదారిపై పర్యవేక్షణ



జనసముద్రం అక్టోబర్ 31 అర్ధవీడు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు

అర్ధవీడు గ్రామంలోని చీమలేరు వాగు రహదారి వద్ద వాగు ప్రవాహం పెరిగిన నేపథ్యంలో స్థానిక పోలీస్ అధికారులు,రెవెన్యూఅధికారులు పర్యావేక్షణ చేపట్టారు. వాగు మీదుగా నీరు ఎక్కువగా ప్రవహిస్తుండటంతో రహదారి ప్రమాదకరంగా మారినట్లు గుర్తించిన ఎస్సై, ప్రజలు వాగు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించి నీటిమట్టం తగ్గేవరకు రాకపోకలు నివారించాలని ఆయన గ్రామస్తులకు భద్రత సూచనలు జారీ చేశారు. ప్రజల రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్ఐ శివ నాంచారయ్య పేర్కొన్నారు. వర్షాలుకొనసాగుతున్నందున గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు మాచర్ల పట్టణం లో పర్యటించనున్న
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 31:

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా శనివారం ( 01.11.2025 ) పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో పర్యటించనున్నారు.

**షెడ్యూల్ వివరాలు..**

ఉదయం: 8.30 నిమిషాలకు 15వ వార్డులోని రైల్వే స్టేషన్ రోడ్, మూర్తయ్య బజార్ నందు పింఛన్ పంపిణీ, వరద బాధితులకు ఉచిత సరుకుల పంపిణీ కార్యక్రమంలో , ఉదయం: 9.30 గంటలకు 1వ వార్డులోని నీలిమ సినిమా థియేటర్ పక్కన ఉన్న కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ, వరద బాధితులకు ఉచిత సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం ఉదయం 11 గంటలకు రాయవరం జంక్షన్, బైపాస్ రోడ్డు పక్కన కొమ్మిరెడ్డి లక్ష్మారెడ్డి నూతన అపార్ట్మెంట్ నిర్మాణానికి జరిగే భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## కల్వల ప్రాజెక్టును వెంటనే మరమ్మతు చేయాలి: ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించాలి.
## జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత





జనసముద్రంన్యూస్,అక్టోబర్:31

కల్వల ప్రాజెక్టును వెంటనే మరమ్మత్తు చేయాలి, కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు స్పందించి కల్వల ప్రాజెక్టుమరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలంలోని, కాచాపూర్ గ్రామం శివారులో మేచినేని శ్రీనివాసరావు వరి పంట మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు నేల వాడడంతో పరిశీలించి, కల్వల ప్రాజెక్ట్ గండిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కల్వల ప్రాజెక్టు 2 సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు పడి ప్రాజెక్టులో నీటి నిల్వ లేక వీణవంక మండలంలోని 10 గ్రామాల రైతులు సాగునీరందక పంటలు ఎలా పండించాలో వేసిన పంటలు ఎలా కాపాడుకోవాలని ఆందోళన చెందుతున్నారని, గద్దపాక కల్వల మత్స్య సహకార సంఘం కు చెందిన 80 కుటుంబాలు కల్వల ప్రాజెక్టు గండి పడడంతో జీవనోపాధి కరువైందని, కల్వల ప్రాజెక్టు మరమత్తు కోసం గతంలో 70 కోట్ల నిధులతో మంజూరు చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని, వెంటనే కలువల ప్రాజెక్టు మరమత్తు కోసం నిధులు విడుదల చేయించేందుకు కేంద్ర సహాయ మంత్రి, ఎమ్మెల్యేలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కలువల ప్రాజెక్టు ఎమ్మెల్యేలు మరమ్మత్తు చేయించేందుకు కృషి చేయాలని, మొంథా తుఫానుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు ప్రభుత్వం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, మండల అధ్యక్షురాలు సల్మా, కాచాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొండ్ర రాజయ్య, జాగృతి నాయకులు, రైతులు ,మహిళల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

**హల్దీ కార్యక్రమంలో హాజరైన కల్వకుంట్ల కవిత**

బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత జక్కని సంజయ్ కుమార్ వివాహ వేడుకలు ఆయన స్వగ్రామం మొలంగూర్ గ్రామంలో మొదలైనవి. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధినేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై నలుగు రాసి, బట్టలు పెట్టి ఆశీర్వదించారు.

## మెంథా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి...

- ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలి..
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి సిపిఐ విజ్ఞప్తి.



దామరచర్ల మండలం.
అక్టోబర్ 31.(జనసముద్రం న్యూస్):

ఇటీవల వచ్చిన మెందా తుఫాను వలన అకాల వర్షాలు పడి రైతుల చేతికి వచ్చిన పంటలు మొత్తం కిందపడి నీట మునిగి రైతులు ఆర్థికంగా నష్టపోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ప్రభుత్వం వెంటనే క్షేత్ర స్థాయిలో అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు,మండలంలోని కొండ్రపోల్ క్యాంపు ప్రాంతంలో సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ రైతులతో కలిసి అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు,ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ఓట్ల కోసం రైతు లేనిదే రాజ్యం లేదని రైతే దేశానికి వెన్నెముక్క అని ఉపన్యాసాలు ఇచ్చి రైతులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత రైతులను మర్చిపోవడం పరిపాటిగా మారిందని ఆయన అన్నారు,రైతులు కష్టకాలంలో ఉన్నప్పుడు ఏ పాలక వర్గ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు రైతులను పరామర్శించడం కానీ ప్రభుత్వం చేత ఆర్థిక సహాయం చేయించడం కానీ చేయటం లేదని కేవలం మాటలకే పరిమితం అవుతున్నారని ఆయన అన్నారు,ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గాని రైతు ఏడ్చిన రాజ్యం గానీ బాగుపడిన దాఖలాలు చరిత్రలో ఎక్కడా లేవని ఇంత కష్టాల్లో వున్న రైతులను ఆదుకోకుంటే ఈ ప్రభుత్వాలకు రైతుల ఉసురు తగలటం ఖాయమని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కొండ్రపోల్‌గ్రామరైతులునరసయ్య,శ్రీనివాస్,మారెమ్మ ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ
## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం





జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,నవంబర్1

సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవం అని పిలువబడే రాష్ట్రీయ ఏకతా దివస్‌ను జరుపుకుంటారు. దేశ సార్వభౌమాధికారం, శాంతి మరియు సమగ్రతను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఈ రోజు భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి కూడా. ఆమె తన పదవీకాలంలో ప్రపంచంలోనే అత్యంతశక్తివంతమైనమహిళగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి నేతృత్వంలో ఐక్యతా ర్యాలీని నిర్వహించింది. జాతీయ జెండాలు, సర్దార్ పటేల్ మరియు ఇందిరా గాంధీ చిత్రపటాలను పట్టుకున్న విద్యార్థులు కళాశాల ప్రాంగణం నుండి జ్ఞానపురం మరియు కాన్వెంట్ జంక్షన్ వరకు భిన్నత్వంలో ఏకత్వం, ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ మరియు ఒకే దేశం – ఒకే జాతి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. 2025 సంవత్సరం సర్దార్ పటేల్ 150వ జయంతిని దేశం ఘనంగా జరుపుకుంటోంది. ప్రిన్సిపాల్ డాక్టర్ సీనియర్ షైజీ మాట్లాడుతూ, ఈ ఐక్యతా పరుగు పౌరులను, ముఖ్యంగా యువతను దేశభక్తి మరియు సామాజిక సామరస్యాన్నిపెంపొందించడంలోనిమగ్నంచేస్తుందని అన్నారు. తరువాత, విద్యార్థులు ఐక్యతపై ప్రతిజ్ఞ చేశారు

## గంకల కవిత అప్పారావు యాదవ్ ఫిర్యాదు పై స్పందించిన అధికారులు

- గంకల నాలుగు ఏళ్ల పోరాటానికి దక్కిన ఫలితం
- రింగ్ పోల్స్ ఏర్పాటు పట్ల ఫలించిన గంకల కవిత అప్పారావు యాదవ్ పోరాటం
- త్వరలో 48 వ వార్డులో రింగ్ పోల్స్ వెలుగులు



జనసముద్రం న్యూస్,కంచరపాలెం,
విశాఖపట్నం,నవంబర్1,

జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమీషనర్,జీవీఎంసీ మేయర్,ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు పలుమార్లు వినతులు చేశారు. గంకల కవిత అప్పారావు యాదవ్ పిర్యాదుపై అధికారులు స్పందించి ఏఈ విజయ శుక్రవారం వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా 48వ వార్డునకు ఏడు నూతన రింగ్ పోల్స్ కేటాయించినట్లు గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా వార్డులో ఏ ప్రాంతంలో రింగ్ పోల్స్ అవసరం ఉన్నది అనేది శుక్రవారం అధికారులతో కలిసి గంకల కవిత అప్పారావు యాదవ్ పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48 వ వార్డు అంతా కొండ ప్రాంతంకావడంతో చీకటి ప్రదేశం నెలకొంటుందని, ఈ చీకటి ప్రదేశంలో ఆకతాయిల ఆగడాలు పెరుగుతున్నాయని, నిత్యం దొంగతనాలు జరుగుతున్నాయని పలుమార్లు కలెక్టర్, జీవీఎంసీ కమీషనర్,జీవీఎంసీ మేయర్,ఏపీఈపీడీసీఎల్ సీఎండి లకు వార్డులో నూతన రింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలని వినతి అందజేయడం జరిగిందని, ఇదే విషయంపై జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించడం జరిగిందన్నారు.

గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుని వార్డులో రింగ్ పోల్స్ అవశ్యకత ఉందని ప్రజల ద్వారా తెలుసుకొని గత నాలుగు ఏళ్లగా పోరాటం చేశామని ఈ పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. పలు మార్లు అందించిన వినతులపై జీవీఎంసీ కమిషనర్,మేయర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి వార్డులో ఏడు రింగ్ పోల్స్ కేటాయించడం జరిగిందని,వాటిని జవహర్ లాల్ నెహ్రు నగర్, ఇందిరా నగర్ –2,ఇందిరా నగర్ –4,ఇందిరా నగర్ –5,జై భారత్ నగర్, పల్నాటి కాలనీ, బాపూజీ నగర్ లో ఒక్కొక్క పోల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒక్కొక్క రింగ్ పోల్ కు నాలుగు నూతన వీధి చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందని గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. ఈ మేరకు వార్డులో అధికారులతో కలిసి పర్యటించి నూతన రింగ్ పోల్స్ ఎక్కడ ఏర్పాటు చేయడం విషయంపై పలు సూచనలు ఇచ్చినట్లు గంకల పేర్కొన్నారు. అతి త్వరలో వార్డులో మరిన్ని వీధి దీపాలు,సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని గంకల హామీ ఇచ్చారు. 48వ వార్డులో రింగ్ పోల్స్ ఏర్పాటు పట్ల గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి ఫలించిందని, వార్డులో గంకల కవిత అప్పారావు యాదవ్ కృషితో నూతన వెలుగులు వెలగడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు యాదవ్ సూచించారు.

## బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## బాలల హక్కుల కోసం ప్రతి విద్యావంతుడు కృషి చేయాలి : తాళ్ళూరి అమర్నాథ్




**జనసముద్రంన్యూస్ , మాచర్ల , అక్టోబర్ 31 :**
బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలల హక్కుల కోసం ప్రతి విద్యావంతులు కృషి చేయాలని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాలబాట డిఓల సమావేశం మాచర్లలోని ఉపాధి హామీ హక్కుల కార్యాలయం నందు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు.
బాలల రక్షణ ౨ బాలల హక్కుల అవగాహన కార్యక్రమానికి బాలబాట ఆర్ సి ఓ పి.ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక మార్పు వస్తుందని,
18 సంవత్సరాల తక్కువ పిల్లలు బాలలే అని వాళ్లకు మాట్లాడే హక్కు ,తమకు ఇష్టమైన హక్కు ,ప్రశ్నించే హక్కులు ఉన్నాయని,పిల్లలు భారతజాతి సంపద అని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ బాలబాట ఏసిఓ కుక్కమూడి యాకోబు మరియు తదితరులు మాట్లాడటం జరిగింది. అనంతరం బాలబాట డివోలకు ప్రొవిజన్స్ అందించారు.

## అమృత సంవాదం క్రింద రాజంపేట రైల్వే ప్రయాణికులకు మౌలికవసతులు పూర్తిగా కల్పించండి:- తల్లెం భరత్ కుమార్ రెడ్డి




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**అక్టోబర్ 31 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం అమృత సంవాదం క్రింద ఎంపికైన రాజంపేట రైల్వే స్టేషన్ ను రైల్వే ప్రయాణికులకు మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి అన్నారు. రైల్వే అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజంపేట రైల్వే స్టేషన్ నందు అమృత సంవాదం కింద తొలి విడతలో విడుదలైన సుమారు రూ.20 కోట్ల రూపాయల ద్వారా రైల్వే స్టేషన్ నందు ఎస్కలేటరు, లిఫ్ట్, నీటి కుళాయిల సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా టికెట్ కౌంటర్ నందు అదనంగా ఒక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు, అంతేకాకుండా రాజంపేట పట్టణం నందు సాంప్రదాయంగా వైభవంగా జరిగే బలిజపల్లి గంగమ్మ జాతర సారే కు ఇబ్బంది కలగకుండా ట్రస్ పాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే పార్లమెంటు కేంద్ర బిందువు రాజంపేట నందు 101 రైల్వే స్టేషన్ ఆనుకొని అండర్ బిడ్జి ఏర్పాటు చేయాలని, రైల్వే రెస్ట్ రూమ్స్, అదనపు స్టాపేజెస్ ,పార్సల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట రామాలయం పుణ్యక్షేత్రం నందు ప్లాట్ఫాం షెల్టర్, అదనపు స్టాపేజెస్ కల్పించాలని అనంతరం రైల్వే కోడూరు ఆర్చ్, అండర్ ప్రాసెస్ బ్రిడ్జిల నందు విద్యుదీకరణ, సీసీ కెమెరాలు ఏర్పాటు, సన్ రూప్ మరియు ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలం, వైద్య సదుపాయం కొరకు విఎంసి హాస్పిటల్ సులువుగా ప్రయాణించుటకు గుంటూరు ఎక్స్ప్రెస్ తీరునామాలైకు పొడిగించాలని మరికొన్ని స్టాపేజెస్ హరిప్రియ ఎక్స్ప్రెస్ కు రైల్వే కోడూరు నందు కల్పించాలని మరియు రెడ్డిపల్లి స్టేషన్ స్టాప్ ఏజస్ ఇవ్వాలని మరియు నందలూరు స్టేషన్ నందు వాటర్ పాయింట్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నంద్యాల రేణిగుంట డెమో సెట్టిగుంట, పుల్లంపేట స్టాపేజ్ కల్పించాలని సూచించారు. ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్ నందు హరిప్రియ ఎక్స్ప్రెస్ ,తిరుమల ఎక్స్ప్రెస్, రాయలసీమ ఎక్స్ప్రెస్ ను ఆపాలని మరియు నందదలూరు నందు వెంకటాద్రి ఎక్స్ప్రెస్ ఆపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డిఎన్ సుదర్శన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ రాజగోపాల్ రెడ్డి,ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాసులు, ఏడియన్ వాసుదేవనాయుడు, అన్నమయ్య జిల్లా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ సన్ శెట్టి నవీన్, సీసీ జనార్ధన్ రెడ్డి, ఐ ఓ డబ్ల్యు దినేష్ రెడ్డి, స్టేషన్ మాస్టర్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం





**గన్నవరం: అక్టోబర్ 31 (జనసముద్రం ప్రతినిధి,సురేష్ )**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, గౌరవ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు గన్నవరం మండల పరిధిలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో వసతి పొందిన దాదాపు 172 కుటుంబాలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున ప్రకటించిన నిత్యావసర సరుకులను మరియు నగదు సహాయాన్ని ఈరోజు సాయంత్రం గన్నవరం మండల తహసిల్దార్ కె.శివయ్య నేతృత్వంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్నా, కృష్ణా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, ఏఎంసీ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు, ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషుమధవి, టిడిపి నాయకులు అన్నే హరికృష్ణ, బుస్సే నాగప్రసాద్, సూరిబోయిన రాంబాబు, జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, టిడిపి బీసీ సెల్ నాయకులు మోదుగుమూడి సత్యనారాయణ, గన్నవరం మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు బుస్సీ సరిత, నెక్కంటి శ్రీదేవి, కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, కేసరపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కోసూరి వెంకట్, బుద్ధవరం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ ముద్రబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి ఆదేశాల మేరకు కోనంపేట భూ సమస్యను పరిష్కరించిన యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట పంచాయితీ కొత్త వడ్డేపల్లికి చెందిన రైతుల మధ్య గత కొన్ని సంవత్సరాల నుండి భూమి తగాదాలు జరుగుతుండగా లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కల్పించుకుని వారి ఊరికి వెళ్ళి ఇరువురి రైతులను కూర్చోబెట్టి వారికి సర్దిచెప్పి భవిష్యత్తులో కూడా ఎటువంటి సమస్య లేకుండా ఇరువురి రైతులకు న్యాయం జరిగే విధంగా భూముల పరిష్కారం చేయడం జరిగింది అని రైతుల పేర్కొన్నారు
ఇరువురి రైతులకు న్యాయం జరిగిన కారణంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ... మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూన్నాం అని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో కోనంపేట గ్రామస్తులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, భూ సమస్య రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

## గంగాధర్ రావు పదవీవిరమణ సందర్భంగా ఘన సత్కారం




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు అక్టోబర్ 31:**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 24 సంవత్సరాలుగా సేవలందించిన సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ కొల్లిమల్లి సత్యగంగాధర్ రావు పదవీవిరమణ పొందారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ జి. రాధాకృష్ణ ఆధ్వర్యంలో సహచరులు,సిబ్బంది మరియుకుటుంబ సభ్యుల సమక్షంలో గంగాధర్ రావు దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఖాతాదారుడు మేడపాటి ఆనందరెడ్డి పాల్గొని, గంగాధర్ రావు దంపతులను సాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.ఆయన మాట్లాడుతూ గంగాధర్ రావు గత 24 ఏళ్లుగా అంకితభావంతో విధులు నిర్వహించారని,బలభద్రపురంబ్రాంచ్‌లోసేవలందించిన ఈ అయిదేళ్లలో ఖాతాదారులతో మమేకమై, చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ,వాళ్లకు అవసరమైన సేవలు అందించేవాడని,ఇటువంటి మనసున్న వ్యక్తి రిటైర్ అవ్వడం మనందరికీ బాధాకరమైన,ఒక ఉద్యోగిగా పదవి విరమణ ఎవరికైనా తప్పదని తన తదుపరి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు,గంగాధర్ రావు కుటుంబ సభ్యులు పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈ సత్కారం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది.

## ఘనంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం దినోత్సవం-

**- ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్**
**- ఎంపీ బస్తిపాటి నాగరాజు, వై నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్**






**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1 (కర్నూల్)**
పశువుల అభివృద్ధి సంఘం సమావేశ భవనము నందుశుక్రవారండీసీఎంఎస్‌చైర్మన్ వై. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కో ఆపరేటివ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొని మాటాడుతూ
ఈ కో- ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ రైతులకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఆ పని చేస్తుందని దీని అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ సహకార సొసైటీ నందు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతినా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
అలాగే రైతులకు పంట నష్టం జరగకుండా వారి పంటలను గిట్టుబాటు ధరకు ఈ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా కూటమి ప్రభుత్వం కొని రైతులకు ఆర్థికనష్టంజరగకుండాచర్యలు తీసుకోనబడుతుందని తెలియజేశారు.వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం – రైతుల ప్రభుత్వం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు గిట్టుబాటు ధరలు కనిపిస్తూ రైతులకునూతన టెక్నాలజీ అందుబాటులో ఉంచడం జరిగింది. టెక్నాలజీని రైతుల ఉపయోగించి ఉత్తమ పంటలను పండించు కోవాలని తెలిపారు.సంఘం అభివృద్ధికి తమ వంతుగా అన్ని విధాలుగా శ్రమిస్తూ సంఘాన్ని అభివృద్ధి పథములోనడుపు తామని అందుకు గాను లోక్ సభ సభ్యులైన బస్తిపాటి నాగరాజు సహకారము అన్ని విధాలుగా తమకు ఉందని తెలిపారు.ముఖ్య అతిధులుగా హాజరైన కర్నూలు జిల్లా సహకార అధికారి అయిన వెంకట కృష్ణ ప్రసంగిస్తూ ఉమ్మడి కర్నూలు జిల్లా యందు జిల్లా సహకారమార్కెటింగ్ సొసైటీ సొసైటీ యొక్క సేవలను కొనియాడారు.
ఈ సమావేశము నందు కర్నూలు జిల్లా సహకార ఆడిట్ అధికారి అయిన చెన్నమ్మ మరియు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కే.రామకృష్ణ డి ఎల్ సి ఓ నాగారమణయ్య,జయకర్, పుల్లయ్య మరియు బిజినెస్ మేనేజర్ వి. రాజేష్ కుమార్ ,సహకార పరపతి సంఘాల సీఈఓ, లు మరియు కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం యొక్క ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టం గుర్తుపెట్టుకుంటా

## సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం.. :మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి





**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**
ప్రభుత్వ వైద్యశాలల పరిరక్షణకు కోటి మంది గళమెత్తనున్నారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాయచోటి రూరల్ మండలంలోని పెమ్మాడపల్లె, చెన్నముక్కపల్లె, దిగువ అబ్బవరం గ్రామాల ప్రజలు ,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితర నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రచ్చబండ కోటి సంతకాల సేకరణ కరపత్రాల ను విడుదల చేసి సంతకాలు చేయించారు.
రాయచోటి ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయంలోనూ శాశ్వత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వెలిగల్లు, శ్రీనివాస పురం,జరికోన ప్రాజెక్ట్ లు,రాయచోటికి రింగ్ రోడ్డు, పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం, జిల్లా కేంద్రం చేయడం, అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్ ల నిర్మాణాలు జరిగా యన్నారు. ఏక కాలంలోనే 1.40 లక్షల శాశ్వత సచివాలయాల ఉద్యోగాలును కల్పించిన చరిత్ర జగన్ ది అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ఆరోగ్యశ్రీ తదితర రంగాలను ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు పన్నుతున్నా రన్నారు.ఇలాంటి అభివృద్ధి పనులు చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన పనులు ఈ ప్రాంతంలో ఒక్కటైనా చేశారా అని అన్నారు.
జగన్ హయాంలో రాయచోటి నియోజక వర్గంలో 20 వేల పక్కా గృహాల మంజూరు, 95 జగనన్న కాలనీల నిర్మాణానికి కృషి చేశామన్నారు. రాయచోటి రూరల్ మండలంలో 2850పక్కా గృహాలు మంజూరు చేయించాయమని, 24 జగనన్న కాలనీల ఏర్పాటుకు కృషి చేశామన్నారు.కూటమి 18 నెలల పాలనా కాలంలో ఒక్క పక్కా భవనం కూడా మంజూరు కాలేదన్నారు.
ఈ ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్‌కు అందజేస్తా మన్నారు.
ప్రజలే నిజమైన తీర్పరిగా నిలవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమానికి కర్తవ్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు.తన 16 ఏళ్ల పదవీ కాలంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేని చంద్రబాబు నాయుడు, ఇప్పుడు జగనన్న వేసిన బాటను అడ్డుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు కోవిడ్ వైరస్‌తో పోరాడుతూ మిగిలిన మూడేళ్లలో 17 కళాశాలలు తెచ్చిన ఘనత జగన్‌కే చెందుతుందన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప విజయం అని పేర్కొన్నారు
పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని స్పష్టం చేశారు. స్వయంగా తాను పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.
పార్టీ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. యువత,విద్యార్థి,మహిళ,ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీ, సోషియల్ మీడియా తదితర విభాగాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.
ఆత్మీయ,ప్రేమానురాగాలతోప్రజలను,కార్యకర్తలు,నాయకులను శ్రీకాంత్ రెడ్డి పేరుపేరునా పలుకరిస్తూ..ప్రజలతో మమేకమయ్యారు.
ఉప సర్పంచ్ తిరుపాల్ నాయుడు, ఎంపిటిసి రామచంద్రా రెడ్డి, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, వెంకట్రామి రెడ్డి,హరినాథ రెడ్డి,సురేష్ కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి,శివారెడ్డి, రామ్మోహన్ రెడ్డి,సుబ్రమణ్యం, రాజు,సుబ్బారెడ్డి,చైతన్య,రమణ,కృష్ణారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,శ్రీధర్ రెడ్డి, రెడ్డేయ్య,సుబ్బారెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,ఉప సర్పంచ్ పల్లపు శివయ్య,పల్లపు రామాంజనేయులు,పల్లపుసుబ్బారావు, దేరంగుల దేవేంద్ర ,కుంచపు ప్రసాద్ మహాదేవ,సుధాకర్, గోపాల్, పల్లపుఉపేంద్ర, మహేంద్ర భాస్కర్, పల్లపు రమణ తదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# బ్రాడీపేట లో కొంగర వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ సమావేశం



**జనసముద్రంన్యూస్, గుంటూరు, అక్టోబర్ 31 :** ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ సమావేశం శుక్రవారం గుంటూరు బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో నగర అధ్యక్షుడు కొంగరవెంకయ్యఅధ్యక్షతన జరిగింది. సమావేశంలో జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఆక్రిడేషన్ కార్డులు, రైల్వే రాయితీ పాస్‌లు, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రెస్ క్లబ్ ఏర్పాటు, జర్నలిస్టులపై దాడులు నివారణపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి సభ్యత్వ నమోదు చేపట్టాలని, నవంబర్ 17న జర్నలిజం దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించాలని తీర్మానించారు. ప్రతి నెలా నగర కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో కమిటీ హెూదాదారులు కె. తిరుపతి రెడ్డి, కె. వెంకయ్య, బి. వై. రెడ్డి (కార్తీక్), బి. వెంకటేశ్వరరావు, ఏ. వీరభద్రరావు, సుభాని, కె. సుజిబాబు, జి. అప్పారావు, రాం బాస్కర్, రఘునాథ్ రెడ్డి, లూర్థరాజు, సుబ్బారావు, వహీద్, పి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# తుపాన్ ప్రభావంతో వరి పంట నష్టాపోయిన రైతులకు యాకరకి రు 25000 లుఇవ్వాలి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.

**గన్నవరం: అక్టోబర్ 31 (జనసముద్రం ప్రతినిధి,సురేష్ )**

మొంథా తుఫాను కారణంగా కృష్ణ,జిల్లాల్లో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశల్లో ఉండగా భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో అనేక వరి చేలు పడిపోయి నీట మునిగిన నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు యాకరానికి ఇరువది ఐదు వేలు రూపాయిలు నష్టం పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి రైతులు హెచ్చు పెట్టుబడులతో వరిసాగు చేశారు వారికి పూర్తిగా దెబ్బతిన్నా రైతులను ఆదుకునేందుకు నష్ట పరిహారం అలాగే కొన పూత దశ నుంచి పాలు పోసుకునే దశ వరకు పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే అంతర్గత కాలువల ద్వారా తొలగించడం అత్యంత ముఖ్యం. నీరు తగ్గిన వెంటనే ఎకరాకు 400 మి.లీ హెక్సాకోనాజోల్ లేదా 200 మి.లీ ప్రోపికోనాజోల్ పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుంది.అటువంటి పంట గన్నవరం మండలం ముస్తాబాద,



సావారిగూడెం,జక్కులనెక్కలం,కేసరపల్లి,

బుద్దవరం,బి బి గూడెం చిక్కవరం,కొత్తగూడెం మరికొన్ని గ్రాలలో ఉన్నాయి. వ్యవసాయ అధికారులను వెంటనే ఆ గ్రామాలు పంపాలని దెబ్బతిన్నా రైతులందరికీ ఉచితంగా మందులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆమే అన్నారు.గన్నవరం మండలం ముస్తాబాద గ్రామం



తదితర గ్రామాలు పంటలను పరిశీలించిన వారిలో వై యస్ ఆర్ సి పి జిల్లా నాయకులు మెచినేని బాబు,అంగడాల సాంబశివరావు,తుంపాటి రాంబాబు,అంగడాల రాంబాబు,సోల గోపి,మెచినేని నిరంజనరావు, మేడసాని శ్రీనివాస్,బి బి గూడెం మాజీసర్పంచ్.రఘుబాబు,సామల ఆంజనేయులు, మాదు చంద్రశేకర్ బండారుపల్లి కోటేశ్వరరావు, మెచినేని విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి తెప్పోత్సవం కీ. పూర్తయిన ఏర్పాట్లు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 31 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి రాణిచిన్నయమ్మారావుపేట లో ఉన్న శ్రీవారి నృసింహసాగర్ లో ప్రతి ఏటా క్షీరాబ్దిద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వారి తెప్పోత్సవం నృసింహసాగర్ లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో చెరువులో చెత్తాచెదారంతో,తామర తుడుముతో నిండి ఉన్న పుష్కరిణిలో గత పది రోజులుగా సిబ్బంది తొలగించి శుభ్రం చేశారు. తెప్పోత్సవం జరిగే చుట్టుపక్కల ప్రాంతాన్ని విద్యుత్ కాంతులతో విరజిల్లేలా పనులు పూర్తి చేశారు. ఉభయ దేవేరులతో శ్రీవారి పుష్కరిణిలో విహరించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. తెప్ప అంటే ఓడ. ఓడలో ఆశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారింపజేయడాన్నే తెప్పోత్సవం అంటారు. స్వామివారిని అమ్మవార్లను హంస ఆకృతి లో ఉన్న తేప్ప పైన ఈ వేడుకను నిర్వహిస్తారు.భక్తులు ఈ వేడుకను తిలకించి ఎంతో మహాభాగ్య గా భావిస్తారు. వీక్షించేందుకు పలు



ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. ఆదివారం సాయంత్రం తుళక్క వాహనంపై తిరువీధుల్లో ఊరేగి పుష్కరిణి వద్దకు చేరుకుంటారు. అనంతరం రాత్రి జరిగే శ్రీ వారి తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు.

ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు హిందూ సాంప్రదాయం ప్రకారం ఆధ్యాత్మికంగా పకృతి కనువిందుగా భక్తుల మెచ్చే విధముగా ఇంజనీరింగ్ అధికారులు వారి కష్టాన్ని భక్తులు ఆకట్టుకునే విధంగా స్వామివారి పల్లకి హంస వాహనాన్ని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరిస్తున్నారు.



తుఫాన్ సైతం లెక్కచేయకుండా వర్షంలో పనులను పూర్తి చేశారు. భక్తులు గమనించి వీక్షించేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయం ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి కోరారు.

ఈ నృసింహసాగరానికి పూర్వ ఆచారం ప్రకారం హిందూ సాంప్రదాయాలు అనుకూలంగా ఇక్కడ నుండి స్వామివారికి తీర్థ బిందె వెళ్లేదని గ్రామస్తులు తెలిపారు. మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని స్వామి వారికి తీర్థ బిందె ప్రారంభించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# ఆది కర్మ యోగి పథకాన్ని ప్రజలకు చెప్పాలి: బిజెపి ..

**జనసముద్రం న్యూస్,అక్టోబర్, తేది31**

ఆది కర్మయోగి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం . ప్రధాని శ్రీ .నరేంద్ర మోడీ గారు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రవేశపెట్టారని ఈ పథకం చింతూరు డివిజన్లో ప్రతి గ్రామానికి ప్రచారం చేయాలని ఈరోజు పెదార్కుర్ గ్రామంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బుర్ర కామేశ్వరి అధ్యక్షతన జరిగిన బిజెపి నాలుగు మండలాల సమావేశం తీర్మానించింది...
ఈ సందర్భంగా బిజెపి పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి. పాయం. వెంకయ్య జిల్లా కార్యదర్శి మోదుగ పెరమయ్యే లు మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు ప్రజలు వాడాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని బిజెపి కేంద్రం ఉద్యమాన్ని గుర్తు చేశారు

విలీన మండలాల్లో కొన్ని పార్టీలు పోలవరం గిరిజనేతర నిర్వాసితుల ను వారి భూములను ఆక్రమించి తీవ్రంగా వేధించటం వలన వ్యవసాయ కూలీలు పని లేకుండా ఆటో కార్మికులు వర్తకులు రైతులు నష్టపోతున్నారని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి పార్టీలు గెలుపు కోసం కృషి చేస్తున్నాయని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..
ఈ కార్యక్రమమునకు బిజెపి కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్. vr పురం మండలం. అధ్యక్షులు ముత్యాల రాంబాబు ..పార్టీ సీనియర్ నాయకులు డి.వి.ఎస్. రమణారెడ్డి. కారం.ధారయ్య .. తుర్రం .అశోక్.. ఉ ఇక.రత్తయ్య .సన్యాసి .మల్లయ్య కడుపు .వెంకటరమణ . సిమడబోయిన.వెంకన్న పూణేమ్. సురేష్ .పాయం





వెంకన్న బాబు కొవ్వల రాజా.పూనికిపాటి .ఏసుబాబు పావని. .వి.శంకర్. పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమమునకు పాల్గొన్నారు



# పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 31 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు తుఫాను అనంతరం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా గ్రామాలలో మురుగునీరు లో ఉండే ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లడం, వాటర్ ట్యాంకులు క్లోరినేషన్ ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ అధికారులు, తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఇంచార్జ్ ఈ ఓ ఆర్ డి శ్రీనివాస్ , ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు , గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పుల్లల చెరువు లో కోతుల బెడద.

**పుల్లల చెరువు.నవంబర్ 01. జనసముద్రం న్యూస్.**

మండలకేంద్రమైన పుల్లల చెరు వులో కోతుల బెడద తో గ్రామ ప్రజలు బెంబేలెత్తిపోతు న్నారు.బస్టాండ్ సెంటర్లో చిరువ్యాపారం చేసుకొనే తోపుడు బండ్ల వద్ద పండ్లను,కూరగాయలను ఎత్తుకువెళ్తు గందరగోళం సృష్టిస్తున్నాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు
ఇళ్లలోకి చొరబడి తినుబండారాలు, ఆహార పదార్థాలు తీసుకెళ్తున్నాయని మహిళలు వాపోతున్నారు.ఇటీవల కోతులు పలువురిని కరచి గాయపరచాయని గ్రామస్థులు తెలిపారు.పంచాయతీ అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోకపోవడంతోగ్రామస్థులు చందాలను వేసుకొనికొండముచ్చులను తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కె9అందముచ్చులతో కోతుల బెడద తీరనుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

# వివాహ శుభాకాంక్షలు తెలిపిన గడికోట శ్రీకాంత్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి.

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**

లక్కిరెడ్డిపల్లిమండలంలోని మద్దిరేవుల గ్రామం జిఎంఆర్ కాలనీ చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త మల్లెబోయిన సురేష్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి . ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,ఉప సర్పంచ్ సంజీవ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, అశోక్ రెడ్డి, చిన్న వెంకటరమణ, నాగేంద్ర, కేశవయ్య,, రాజేష్, చీమలపెంట శవరయ్య, సురేష్, విజయ్, రమేష్, మోహన్, కుమార్, ధనపాల్,ప్రవీణ్,ఏసు, తదితరులు పాల్గొన్నారు.



# కడప ఆమీన్ పీర్ దర్గా గంధం ,ఉరుసు మహెూత్సవానికి సుగవాసి ప్రసాద్ బాబు కి ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్31**

కడప ఆమీన్ పీర్ పెద్ద దర్గా గంధం మరియు ఉరుసు 5 వ తేదీ నుండి 9 వరకు జరిగే మహెూత్సవానికి విచ్చేయ వలసిందిగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని శుక్రవారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో కడప దర్గా పీఠాధిపతుల శిష్య బృందం మర్యాద పూర్వకంగా కలిసి గంధ మహెూత్సవ ఆహ్వాన పత్రికను సుగవాసి ప్రసాద్ బాబు కి అందజేశారు. కడప దర్గా పీఠాధిపతులు తమరిని గంధ మహెూత్సవానికి ఆహ్వానించామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రసాద్ బాబు కి తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 31 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన కేసునుకుర్తి వీరబ్రహ్మం కుటుంబం నివసిస్తున్న గృహం మొంథా తూఫాన్ కారణంగా పూర్తిగా నేలకొరిగిన కారణంగా బాధిత కుటుంబానికి శుక్రవారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు సొంతగా తక్షణ సహాయంగా 10,000/- పది వేల రూపాయలు గ్రామ నాయకుల ద్వారా అందజేశారు.
అంతేకాకుండా త్వరలోనే ప్రభుత్వ నుండి వచ్చే సహాయం కూడా అందేలా చూస్తామన్నారు.



# నెల్లిపూడి ప్రజలు స్వయంగా నిర్మించుకున్న వంతెన ధ్వంసం-రైతులు,పశువుల కాపరులకు ఇబ్బందులు.





**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 31**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, బకులూరు పంచాయతీ పరిధిలోని నెల్లిపూడి గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా స్థానికులు స్వయంగా నిర్మించుకున్న పంట కాలువ వంతెన పూర్తిగా ధ్వంసమైంది.ఈ వంతెన దెబ్బతినడంతో గ్రామానికి చెందిన రైతులు, పశువుల కాపరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతిరోజు పంట పొలాలకు వెళ్లే ప్రధాన దారిగా ఉపయోగించే ఈ వంతెన దాటితేనే సుమారు 100 ఎకరాల భూములపై సాగు జరుగుతుంది. వంతెన కూలిపోవడంతో రైతులు పొలాలకు చేరుకోవడం కష్టమైపోయింది.గ్రామస్థులు మాట్లాడుతూ "తమ కష్టార్జిత ధనంతో, గ్రామస్తుల సహకారంతో నిర్మించుకున్న వంతెన ఒక్క తుఫానుతో పూర్తిగా ధ్వంసమైందని,పంటలు నష్టపోకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వంతెనను పునర్నిర్మించాలని" విజ్ఞప్తి చేశారు.

# హుక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి-జాతీయ ఐక్యత దినోత్సవం.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 31**

"భారత ఐరన్ మాన్" సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ పటేల్ భారత దేశ ఐక్యతకు చేసిన అసాధారణ కృషి, నాయకత్వం మరియు దేశభక్తిని స్మరించారు. ఆయన దేశ నిర్మాణానికి పునాది వేసిన మహానుభావుడని,యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని సూచించారు.పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎస్. వెంకట రమణ మాట్లాడుతూ,సర్దార్ పటేల్ స్వాతంత్ర్య సమరంలో చేసిన త్యాగాలు, దేశాన్ని ఏకం చేయడంలో ఆయన చూపిన దూరదృష్టిని వివరించారు.దేశ ఐక్యతను కాపాడే దిశగా ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం చివరలో విద్యార్థినులు "జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ" చేసి, దేశ ఐక్యతకు తమ అంకితభావాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# నేషనల్ తైక్వాండో పోటీలకు వెళ్లలేకపోయానని గిరిజన యువతి ఆవేదన.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 31**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,బూదరాళ్ళు పంచాయతీ,నూకరాయి తోట గ్రామానికి చెందిన గిరిజన యువతి వంతల దివ్య రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక నేషనల్ పోటీలకు హాజరుకాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేసింది."మా ప్రాంతం అడవి మధ్యలో ఉండటంతో రోడ్లు,వాహన సదుపాయాలు లేక పోవడం వల్ల పోటీలకు వెళ్లలేకపోయాను.భవిష్యత్తులో మాకు సరైన సహాయం, కోచ్‌ల నుండి శిక్షణ మరియు ప్రయాణ సదుపాయాలు కల్పిస్తే మేము కూడా దేశ స్థాయిలో ప్రతిభ చూపగలము" అని దివ్య కోరింది.

# కళాకారుల సంక్షేమాని కృషి చేయాలి





**జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 31**

అన్నమయ్య జిల్లా సకల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీటింగ్ లక్కిరెడ్డిపల్లి మండలం వేంపల్లి రూట్ శ్రీ కళ్యాణి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఆర్ ఆర్ ఆర్ కళ్యాణ మండపం వేదికగా 350 మంది వివిధ కళా కార్యక్రమాలు నిర్వహించే కళాకారులు మీటింగ్ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కళాకారుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలియజేశారు కళాకారులు ఎవరైనా ఉన్నా వారిని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి రాయితీలను పెన్షన్లను ఇప్పించాలని సూచించారు ఇప్పటికే ప్రభుత్వం కొందరికి డప్పు కళాకారులకు పేద కళాకారులకు పెన్షన్లు ఇస్తున్నారు ప్రతి ఒక్క కళాకారులు ఐకమత్యంగా ఉండి కళలను ప్రజలకు చెరువ చేయాలని సూచించారు అలాగే లక్కిరెడ్డిపల్లిమండలంలోవెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ఈ కార్యక్రమం జరగడం చాలా శుభసూచకమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సకల కళాకారులు అన్ని మండలాల నుంచి పాల్గొన్నారు





# మానవత్వం చాటుకున్న ప్రభు యేసుక్రీస్తు ప్రార్థనా సంఘస్తులు - ఇల్లూరు

**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**

మధిర మండలం ఇల్లూరు గ్రామంలో ప్రభు యేసు క్రీస్తు ప్రార్థన సంఘస్తులు , కొండ వెంకటరావు గారి ఆరోగ్య పరిస్థితి బాగోని కారణంగా సంఘం తరఫున వారికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. రెవ"కె .మోషే మరియు సంఘస్తులు అందరూ ప్రార్థన చేసి ఆరోగ్యం కుదుటపడాలని దేవుని వేడుకున్నారు.

# ఘనంగా స్వర్గీయ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు - రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో పాల్గొన్న సీఐ బాలస్వామి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (అక్టోబర్.31)జనసముద్రం న్యూస్**




ఘట్కేసర్ మున్సిపల్ లో భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి, భారత రత్న,స్వర్గీయ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నేషనల్ యూనిటీ డే రన్ ఫర్ యూనిటీ విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న ఘట్కేసర్ సీఐ బాలస్వామి,ఎస్సై ప్రభాకర్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు మచ్చెందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,మత్స శాఖ జిల్లా డైరెక్టర్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్,ఉపాధ్యక్షులు నాగరాజు ముదిరాజ్,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ అధ్యక్షులు కేశవ పట్నం ఆంజనేయులు, బి బ్లాక్ SC సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్, కీసర గుట్ట దేవాలయ మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి నర్సింగ్ రావు,కడ పోల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 4వేల గజాల పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకున్న హైడ్రా





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.31) జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో 774, 775, 776, 778, 779 సర్వేనెంబర్ లో గల 4000 గజాల పార్కు స్థలం కబ్జాకు గురి కావడంతో కాలనీవాసులు హైడ్రాను కలిసి వినతి పత్రం అందజేశారు. దానిపై స్పందించిన హైడ్రా అధికారులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న 4000 గజాల పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకోని ఆ స్థలం చుట్టూ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేయడం జరిగింది.కాలనీవాసులు మాట్లాడుతూ... 1985లో 27 ఎకరాల స్థలం లేఔట్ చేయడం జరిగింది.అప్పట్లో 4000 గజాలు పార్కు స్థలం వదలడం జరిగింది.వదిలిన పార్కు స్థలాన్ని 2006 బోగస్ డాక్యుమెంట్లు సృష్టించి,ఆ స్థలాన్ని వేరే వాళ్లకు అమ్మటం జరిగింది.దానిపై కాలనీ వాసులు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు అందజేసిన అధికారులలోఎటువంటిస్పందనలేకపోవడంతో,కాలనీవాసులు హైడ్రాధికారులను ఆశ్రయించడం జరిగింది.

వారు స్పందించి హైడ్రాధికారులు వాటిలో ఉన్న బోర్డులను తొలగించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.గతంలో ఎవరు చేయలేని పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా అధికారుల ద్వారా దీనిని స్వాధీనం చేసుకొని కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి,హైడ్రాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# పత్తూరు. పెంచలయ్య మూడవ వర్ధంతి సందర్భంగా భారీ అన్నదానం వారి ధర్మపత్ని పత్తూరు మరియమ్మ



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం ప్రకాష్ నగర్ కాలనీ వాస్తవ్యులు కీర్తిశేషులు పత్తూరు పెంచలయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శ్రీమతి పత్తూరు మరియమ్మ, కుమారుడు పత్తూరు .శ్రీనివాసులు ఎన్.ఆర్.ఐ, వారి పెద్ద కుమార్తె మద్దెల విజయమ్మ, వారి రెండవ కుమార్తె వరికుంట రాజమ్మ, రమేష్ దంపతులు, వారి కుమార్తె మందపల్లి పార్వతి, శ్రీనివాసులు దంపతులు, మనవళ్ళు శివప్రసాద్, జగదీష్ ,విష్ణు వికాస్, మనవరాళ్లు అనురాధ ,శ్రీజ, ఓబులు వారి పల్లె మండలంలోని పెద్దఓరంపాడు గ్రామ రెవెన్యూ గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో అద్భుతమైన ప్రత్యేకమైన భారీ అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్నారు నేటి కలియుగ సమాజంలో కన్నవారికి పట్టెడన్నం పెట్టగలిగే వారు కరువై ఎంతోమంది పెద్దలు వయోవృద్ధ మహిళలు, ఓయో వృద్ధ పురుషులు, దివ్యాంగులు బాల బాలికలు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకొనుటకు ఓ గొప్ప ఓ గొప్ప ప్రత్యేక పండగ వాతావరణం లాగా పత్తూరు పెంచలయ్య మూడవ వర్ధంతిని వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా జరిపించి అందరి ఆకలి తీర్చారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పత్తూరి పెంచలయ్య వారికి ప్రత్యేక నివాళులు తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన బహుజన సమాజ్ పార్టీ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 31**




వంగర గురుకుల పాఠశాలలో మరణించిన వనం శ్రీ వర్షిత కుటుంబాన్ని బహుజన సమాజ్ పార్టీ నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ మాట్లాడుతూ శ్రీ వర్షిత మరణం వెనుక దాగిన నిజాలని ఈ ప్రభుత్వం వెంటనే వెల్లడించి బాదిత కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు15న శ్రీ వర్షిత కలెక్టర్ కి గురుకులంలో నెలకొన్న సమస్యల గురించి ఫిర్యాదు చేయగా, గురుకుల సిబ్బంది కావాలని ఇబ్బందుల పాలుచేయడం వల్ల ఈ మరణం సంభవించిందని తెలుపుతున్న తల్లిదండ్రుల అనుమానాలని నివృత్తి చేసి ఈ మరణానికి గల కారణమైన సిబ్బందిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఆగస్టు 15 నుంచి శ్రీ వర్షిత మరణించిన రోజు వరకి గురుకులంలో గల సిసి ఫుటేజ్ ని జిల్లా కలెక్టర్ సిబ్బంది ,ఎస్పీ వెంటనే సేకరించి క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు అండగా నిలవాలన్నారు. విద్యాశాఖ మంత్రిగా మరియు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును ప్రత్యేకంగా తీసుకొని హైకోర్టు జడ్జి చేత విచారణ కమిటీ వేయించి గురుకులంలో జరుగుతున్న మరణాలకి అడ్డుకట్ట వేయాలని సూచించారు.

శ్రీ వర్షిత మరణానికి గల బాధ్యులను శిక్షించేవరకు చేసే న్యాయపోరాటంలో బహుజన్ సమాజ్ పార్టీ ముందంజలోఉంటుందని శ్రీ వర్షిత తల్లిదండ్రులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి మొగిలయ్య , నియోజకవర్గ ఇంచార్జి లు గిన్నారపు మహేందర్ , వేల్పుల మల్లేశం , నియోజకవర్గ అధ్యక్షుడు మంద సమ్మయ్య, రామ్ శ్రీనివాస్ , కండె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,నవంబర్, 01.2025

# అడవిలో ప్రమాదకర వస్తువులతో పట్టు బడిన ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసిన అటవీశాఖ అధికారులు

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**

జన్నారం మండలం తపాలపూర్ కి చెందిన ఎ,1 ఎదుల చంద్రయ్య మరియు ఎ,2 వొడ్డేపల్లి శ్రీనివాస్‌లను తపాలపూర్ బీట్ అటవీ ప్రాంతంలో ఎఫ్ ఎస్ ఓ నహీదా, తపాలపూర్, బేస్ క్యాంప్ వాచర్స్ కలిసి అడవిలో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను వారి వద్ద ఉన్న రంపం , జి వైర్‌తో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎఫ్ ఆర్ ఓ సుష్మా రావు తాడ్లపేట్, అదేశాల మేరకు, డి ఆర్ ఓ సాగరిక, ఎఫ్ ఎస్ ఓ నహీదా, ఎఫ్ బి ఓ సాయి , ఎఫ్‌బిఓ,ఎఫ్‌బిఓ శ్రీకాంత్,, అటవీశాఖ అధికారులు పట్టుకుని జన్నారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, ముందు హాజరుపరిచారు. నిందితులకు, ఒక్కొక్కరికి ఆరు నెలల పరిమితికి 50,000/- పూచీకత్తు తో, శాంతి మంచి ప్రవర్తనను కలిగివుంటామని హామీ ఇస్తూ సత్ప్రవర్తన బాండ్ పై సంతకం చేశారు.




అడవిలో అనవసరంగా సంచరిస్తూ వన్యప్రాణుల అడవి వృక్షాల ఆయుధాలతో తిరిగితే వారిపై కఠిన చర్యలు తప్పవని తాలాపేట ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.

# భద్రాచలం గ్రామ పంచాయతీ విధులు దుర్వినియోగం..







**- పేదల నివాసాలను మరచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం సీసీ రోడ్డులు..**
**- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి..**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 31**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

స్థానికసమస్యల పరిష్కారంలో అధికారుల వైఫల్యం.. కరకట్ట పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి.
సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు
స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఐఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి ఈవో కి వినతిలి
పట్టణ వ్యాప్తంగా పారిశుధ్య పనులను చేపడతాం ఈవో హామీ.

భద్రాచలంగ్రామపంచాయతీనిధులనుదుర్వినియోగానికి పాల్పడుతూ జనావాసాల మధ్య నిర్మించాల్సిన సిసి రోడ్డులో రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసం ఖాళీ స్థలాలకు వద్ద ప్రైవేట్ కాటేజీల వద్ద ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్మిస్తున్నారని పేదల నివాసాలను మరిచి ప్రైవేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే గ్రామపంచాయతీ అధికారుల విధానం సరైంది కాదని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తీవ్రంగా ఆరోపించారు. శుక్రవారం స్థానిక సమస్యలను పరిష్కరించాలని పట్టణ వ్యాప్తంగా పేరుకుపోయిన పాశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ రాజుపేట జగదీష్ కాలనీ, కొత్త కాలనీ, సుభాష్ నగర్, అశోక్ నగర్, భూపతి రావు కాలనీ, రంగనాయకుల గుట్ట, సుందరయ్య కాలనీ, కుర్రాజులు గుట్ట, ఎంపీ కాలనీ, ఏఎంసీ కాలనీ,తదితర పేదలు నివసించే కాలనీలలో సైడ్ డ్రైన్ లు, సీసీ రోడ్డు లేక మురుగునీరు రోడ్లపై పారుతుందని అన్నారు. పెరిగిన జనావాసాలకు అనుగుణంగా వీధిలైట్లు కూడా లేక చీకట్లోనే వందలాది కుటుంబాలు గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఉండే కాలనీలలో కనీసం సైడ్ కాలువలు కూడా నిర్మించని గ్రామపంచాయతీ అధికారులు రెడ్డి సత్రానికి 10 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు ని మంజూరు చేశారని అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు వ్యాపారాలు చేసే ఖాళీ స్థలాల వద్ద సిమెంట్ రోడ్లను నిర్మించారని ఆరోపించారు. ప్రజలు ఇంటి పన్నుల రూపంలో డబ్బులు చెల్లిస్తుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరేలా రోడ్లు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. వెంటనే శివారు కాలనీలలో రోడ్లు నిర్మించకపోతే గ్రామపంచాయతీ పాలనను స్తంభింప చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ధనకొండ రాఘవయ్య ఎస్ డి ఫిరోజ్ చాట్ల శ్రీనివాసరావు కనక శ్రీ నకిరేకంటి నాగరాజు ఉస్తేల జ్యోతి జీవనజ్యోతి కుంజా శ్రీనివాస కొరడా శ్రీనివాసరావు సంద్ర భూపేంద్ర డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ బాబు ఆది పోసి ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరోక్షంగా భయపెట్టాలని చూస్తే సహించేది లేదు..మధిర ప్రెస్ క్లబ్ ఖండన

**- వివరణ పేరుతో అక్రమ కేసులు బనాయిస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ఏ ప్రకారం జర్నలిస్టుల హక్కుల రక్షణ కై పోరాటం.**
**- జర్నలిస్టులు ప్రజల పక్షాన ఉండి వార్తలు రాసే వారే... ఎవరిపైన వ్యక్తిగత ఉద్దేశంతో జర్నలిస్టులు వార్తలు రాయరు..**
**- ప్రజా సమస్యలను వెలికి తీస్తే అక్రమ కేసులు పెడతారా..!**
**- ప్రజా సమస్యలను పట్టించుకోని కొందరి అధికారులపై వార్తలు రాస్తే కలానికి సంకెళ్లు వేస్తారా..?**
**- ఇది ఎక్కడ ప్రజాస్వామ్యం..!**

మధిర ప్రెస్‌క్లబ్
రి.నెం. 295/15

**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**

మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రజల పక్షాన పనిచేస్తున్న జర్నలిస్టులను పరోక్షంగా భయపెట్టాలని చూస్తే సహించేది లేదని మధిర ప్రెస్ క్లబ్ ప్రెస్ నోట్ ద్వారా ఖండించారు. జర్నలిస్టులు ప్రజల పక్షాన ఉండి ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుపోయి ఆ సమస్య పరిష్కారం కోసం రూపాయి జీతం ఆశించకుండా ప్రజల కోసం పనిచేస్తుంటే అలాంటి జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయిస్తామని వివరణ పేరుతో తప్పుడు కేసులు పెట్టేందుకు కొందరు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని మధిర ప్రెస్ క్లబ్ ఖండిస్తుంది. ఎవరైనా తప్పుడు వార్తల రాస్తే వారిని పిలిపించి మాట్లాడి ఎందుకు ఆ వార్త రాయాల్సి వచ్చిందో మీరు కూడా వివరణ తీసుకొని కేసు పెట్టండి అంతేతప్ప ప్రజా సమస్యలు విస్మరించి బాధ్యత రాహిత్యంగా వ్యవహరించే ఉద్యోగులపై.. కాంట్రాక్టర్లపై... వ్యవస్థలు.. సంస్థలపై వార్తలు రాస్తే కేసులు పెడతామని భయపెడితే నికార్సైన జర్నలిస్టులు ఎవరు భయపడరని ఈ సందర్భంగా తెలియజేశారు. అసలు ఎవరు విలేకరు..?ఎవరు ఏ వార్త ఫార్వర్డ్ చేస్తున్నారు ఎవరు వెనక ఎవరు ఉండి తప్పుడు ప్రచారాలు అసత్యపు మాటలు చెబుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారో ప్రజలకు తెలుసు. నిజంగా కావాలనే ఎవరైనా తప్పుడు
వార్తలు రాసిన ఫార్వార్డ్ చేసిన అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి దానికి ప్రెస్ క్లబ్ గా మేము సహకరిస్తాం. కానీ కొందరు రాజకీయ నాయకులు మాటలు విని లేకుంటే వేరే వ్యక్తులు మాటలు విని జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి కలానికి సంకెళ్లు వేయాలని చూస్తే సహించేది లేదని తెలియజేస్తున్నాం.. జర్నలిస్ట్ విలువలకు వార్తలు రాసే విధానానికి తేడా ఉంటుందని ప్రజా సమస్యలే జర్నలిస్టుల ఏకైక ఎజెండా అంతేతప్ప ఎవరి పైన వ్యక్తిగత ద్వేషంగాని, ఉద్దేశం గానీ ఉండదని దయచేసి అధికారులు ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలని వాస్తవాలను గ్రహించాలనినిజాలునిర్భయంగారాసే జర్నలిస్టులను అధికారం పేరుతో భయపెట్టాలని చూస్తే సహించేదే లేదన్నారు. అదే విధంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1) (ఏ)ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును
ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ గుర్తు చేసింది. మధిరలో జర్నలిస్టులపై జరిగే అసత్య పరిణామాలపై రాజకీయ పార్టీలు కూడా ఆలోచించాలని
జర్నలిస్టులు ప్రజల కోసం.. ప్రజా సమస్యలపైనే వార్తలు రాస్తారే తప్ప వారి వ్యక్తిగత ప్రయోజనం ఏమీ ఉండదని ఆ దిశగా మధిర సమాజం కూడా ఆలోచన చేయాలని మధిర ప్రెస్ క్లబ్ గా విజ్ఞప్తి చేస్తున్నాం.

# రాంరెడ్డి చికెన్ మార్కెట్ ను ప్రారంభించిన పావని జంగయ్య యాదవ్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (అక్టోబర్.31),జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంరెడ్డి చికెన్ మార్కెట్ ను ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా చికెన్ షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మంచి పౌష్టి కరమైన చికెన్ అందించలని ప్రజలకు నాశిరకం చికెన్ ఇవ్వకూడదు అని తెలిపారు.
ఈ కార్యక్రమం ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్,మేజర్ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,నాయకులు నర్సింగ్,టీంకు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన శ్రీ అభయ గణపతి విగ్రహా ప్రతిష్ట.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**అక్టోబర్ 31 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం స్థానిక సంత మార్కెట్ సమీపంలో స్థానికరాలు ముత్యాల అరుణ అనే భక్తురాలు కృషి చేసి భక్తుల సహాకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ గణపతి స్వామి వారి ఆలయం లో శుక్రవారం ఉదయం ఇమ్మడి రత్నాజీ దంపతులు విగ్రహ దాతగా నిలిచి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు . తదుపరి వేలాది మంది భక్తులకు అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకుని అన్న ప్రసాదాం స్వీకరించారు.
ఈకార్యక్రమంలో ఎన్,డి,ఏ కూటమి నాయకులు ఇమ్మడి రత్నాజి , మట్టపర్తి రూపేష్ కుమార్ బద్రి , గువ్వల మావుళ్లు , చిలుకూరి ధర్మారావు , కోట అంజన్ కుమార్ , గోరంట్ల చంద్రశేఖర్ , కొత్తపల్లి సుబ్బారావు , వై. రాంబాబు చిగురుపల్లి స్యాముల్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులున్నారు.

# తారవ్వ ధాన్యం కొనుగోలు ..ఖాతాలో రెండు లక్షల 50 వేలు



**జనసముద్రం న్యూస్,**
**కోహెడ, అక్టోబర్ 31: ( కోహెడప్రసాదరావు)**

మొంథా తుఫానులో నష్టపోయిన తారవ్వ అనే మహిళ రైతు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఏఎంసీ అధికారులు శుక్రవారం కొనుగోలు చేశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించిన అనంతరం త్వరితగతిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని చేపట్టి తక్షణ సహాయం అందించారు.
ప్రభుత్వ తక్షణ స్పందనతో రైతుల ధాన్యం పూర్తిగా కొనుగోలు చేశారు.
మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల ఏఎంసి హుస్నాబాద్ పరిధిలోని పలు రైతుల వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడవడం జరిగింది.
ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం తక్షణమే స్పందించింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ
మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో , సివిల్ సప్లై కమిషనర్ మార్గదర్శకత్వంలో, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హేమావతి మార్గదర్శకత్వంలో సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, మార్కెటింగ్ మరియు వ్యవసాయ శాఖ
అధికారులు ఏఎంసీ శుక్రవారం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ ను సందర్శించారు. రైతులు ఎలాంటి నష్టపోకుండా, తడిసిన ధాన్యం మొత్తాన్ని కూడా కొనుగోలు కేంద్రంలోనే పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.
దీనిలో భాగంగా శుక్రవారం 18 లారీ వాహనాలను ఏర్పాటు చేసి, వందకు పైగా హమాలీలను రంగంలోకి దింపి, 100 మంది పైగా రైతుల నుండి సుమారు 526 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, జిల్లాలోని రైస్ మిల్లులకు ఒక్కో లారీ చొప్పున తరలించడం జరిగింది.
ఈ సందర్భంగా వర్షానికి పూర్తిగా తడిసిన తారవ్వ అనే మహిళ రైతు 106.80 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, రూ. 2,55,145 మొత్తాన్ని రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. రైతు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.
కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనర్ ఆఫీస్ నుండి డిప్యూటీ కమిషనర్ కొండలరావు, జిఎం ప్రొక్యూర్‌మెంట్ నాగేశ్వరరావు ఏఎంసి హుస్నాబాద్‌కు సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా సాగేలా చూశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram